# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
23-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 295
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


కార్తీక మాసం, గురువారం, తిథి. ఏకాదశి సా.09.02 వరకు, నక్షత్రం: ఉత్తరాభాద్ర, సా:05.16 వరకు, వర్జ్యం: ఉ.04.38-06.09 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.11-10.55 వరకు, రాహుకాలం: మ.01.25-02.49 వరకు



## AI సమాజానికి రక్షణగా ఉండాలి

**జీ20 సమ్మిట్‌లో ప్రధాని మోడీ..**

**న్యూఢిల్లీ, నవంబర్ 22 :** ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్(ఏఐ) వేగవంతమైన వృద్ధితో భద్రతా సమస్యలు ఏర్పడుతున్నాయని, వీటిని సరిగా పరిశీలించాలని ప్రధాని నరేంద్రమోడీ పిలునిచ్చారు. ఈ సమస్యను పరిష్కరించడానికి జీ-20 దేశాలు సంయుక్తంగా పనిచేయాలని కోరారు. బుధవారం వర్చువల్‌గా జరిగిన జీ20 సమ్మిట్‌లో ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగించారు. ప్రస్తుతం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను డెవలప్ చేయాలని సూచించారు. ఏఐ ప్రజలకు చేరువకావాలి.. ఇది సమాజానికి సురక్షితంగా ఉండాలని ప్రధాని అన్నారు. డీప్‌ఫేక్ అనేది పెద్ద ఆందోళన అని ఆయన చెప్పారు. ఇటీవల కాలంలో ఏఐ డీప్ ఫేక్ వీడియోలు ఇండియాలో వివాదాస్పదంగా మారాయి. ముఖ్యంగా నటి రష్మికా మందన్న డీప్ ఫేక్ వీడియో చర్చనీయాంశంగా మారింది. బ్రిటిష్ ఇన్‌ఫ్లూయెన్సర్ వీడియోను మార్ఫింగ్ చేసి రష్మికా వీడియోగా వైరల్ ..మిగతా 2లో



## అహంకార సీఎం కేసీఆర్‌ను గద్దె దించాలి..

ఢిల్లీకి బీజేపీ, హైదరాబాద్‌కు బీఆర్ఎస్ ఒక్కటే..

మోడీ, కేసీఆర్ పాలనలో పేదల జీవితాలు దుర్భరంగా మరాయి

ఇందిరమ్మ మహా నేత.. ఆమెపై కేసీఆర్ చేస్తున్న విమర్శలను నేను తీవ్రంగా ఖండిస్తున్నా

ఆహార ధాన్యాల కొరత తీర్చింది ఇందిరమ్మ

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

2



## దళితులను మోసం చేసిన దగాకోర్ కేసీఆర్

75 ఏండ్ల నుండి అగ్రవర్ణాలదే ఆధిపత్యం

అన్ని వర్గాలకు సమన్యాయం బీజేపితోనే సాధ్యం

మోదీ నేతృత్వంలో దళితులకు పెద్దపీట

మహిళలకు చట్టసభల్లో స్థానం కల్పించిన వ్యక్తి ప్రధాని మోదీ

అంబేద్కర్ తర్వాత మహిళల కోసం ఆలోచించిన వ్యక్తి మోదీ

సోదరుడు రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి

బిసి ముఖ్యమంత్రి ఏర్పాటుకు కదం తొక్కాలి

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

**దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 22 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిని దళితుడిని చేస్తానని చెప్పిన నాటి నుండి నేటి వరకు సీఎం కేసీఆర్ దళితులను, దళిత జాతిని మోసం చేస్తూనే వస్తున్నాడని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. తెలంగాణ సాధించిన తర్వాత రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్క దళితుడికి మంత్రి పదవి ఇవ్వకుండా దళితులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రోజున దుబ్బాక భారతీయ జనతా పార్టీ ..మిగతా 2లో



## ప్రధాని మోడీ చెడు శకునం

**అందుకే భారత్ మ్యాచ్ ఓడిపోయింది**

**ప్రధాని మోడీపై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు.. ఈసీకి బీజేపీ ఫిర్యాదు..**

**న్యూఢిల్లీ, నవంబర్ 22 :** ప్రధాని నరేంద్రమోడీని చెడు శకునంగా అభివర్ణిస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారింది. నవంబర్ 19న అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆస్ట్రేలియా వర్సెస్ ఇండియా ఫైనల్ మ్యాచ్‌కు ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యారు. అయితే రాహుల్ గాంధీ రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జలోర్లో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ.. ..మిగతా 2లో

# 58 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో.. ప్రజలకు కష్టాలే

**కాంగ్రెస్ కనీసం ప్రజలకు తాగునీరు అందించలేదు..!**

కాంగ్రెస్ వచ్చేది లేదు సచ్చేది లేదు

రైతు బంధు పథకం ద్వారా ప్రజల సొమ్ము దుబారా అవుతుందన్నది దుష్ప్రచారమే

తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తి

పథకాలు కావాలంటే పైలెట్‌కే ఓటు వేయండి

సంక్షేమాన్ని ఆగకుండా అమలు చేస్తాం

వికారాబాద్ జిల్లా తాండూరులో ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్





**వికారాబాద్, నవంబర్ 22 (మనం ప్రతినిధి):**

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కనీసం తాగునీరు కూడా అందివ్వలేదని సీఎం కేసీఆర్ విమర్శించారు. 58 ఏళ్ల పాలనలో తాగునీరు కాదు, సాగునీరు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని విలియం మూన్ హై స్కూల్ గ్రౌండ్‌లో బుధవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ..మిగతా 2లో



## ఒళ్లు కొవ్వెక్కి మాట్లాడుతున్నావా?

**యూజ్ లెస్ ఫెలో.. నిరుద్యోగులను బూతులు తిడతావా?**

**ముడతల చొక్కా, అరిగిన రబ్బర్ చెప్పుల గతాన్ని గుర్తు చేసుకో..**

**కేటీఆర్‌పై బండి ఫైర్**

**చొప్పదండి, నవంబర్ 22 (మనం న్యూస్) :** 'యూజ్ లెస్ ఫెలో.. ఉద్యోగాలు ఎందుకివ్వడం లేదని నిరుద్యోగులు నిరసన తెలిపితే సముదాయించాల్సింది పోయి.. తిడతావా? దవడ పళ్లు రాలగొడితే సరి.. కండకావరమెక్కి మాట్లాడుతున్నవ్.. ఒక్కసారి మడతల చొక్కా.. అరిగిన రబ్బర్ చెప్పులేసుకున్న నీ గతాన్ని గుర్తు చేసుకో' అంటూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో కెటిఆర్‌పై ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం ..మిగతా 2లో



## ఖమ్మం వన్ టౌన్ నా గుండెకాయ

దుర్భరమైన ప్రాంతాన్ని అద్భుతంగా చేసుకున్నాం

అభివృద్ధి చేసిన నన్ను గెలిపించాలి

రోడ్‌షోలో పువ్వాడ అజయ్ కుమార్

2

## మోసం చేయడం కేసీఆర్ నైజం



ఓడించాలే.. పొలిమేర దాటే వరకు తరమాలె

తింటే బకాసురుడు.. పంటే కుంభకర్ణుడు

కొడంగల్ వెళ్తే కర్రుకాల్చి వాత పెట్టారు

ఆరు గ్యారంటీలు ముమ్మాటికీ అమలు

పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

**సిద్దిపేట/గజ్వేల్, నవంబర్ 22 (మనం ప్రతినిధి):** మోసం చేయడం కేసీఆర్ నైజం, నమ్మిన వారిని నట్టేట ముంచడం వెన్నతో పెట్టిన విద్య. గెలిపించిన ప్రజలకు ఏమీ చేయడు. కర్రుకాల్చి వాత పెడుతారని తెలియగానే జారుకుంటడు. ఇప్పటికైనా సోయికి రావాలె.. గజ్వేల్‌లో ఓడగొట్టాలే.. ఫామ్ హౌజ్ నుంచి తరమాలి అని పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని నారాయణఖేడ్ కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డిలకు మద్ధతుగా నిర్వహించిన బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఈ ..మిగతా 2లో



## కాంగ్రెస్ సునామి సృష్టిస్తుంది

హుజూర్‌నగర్‌లో భారీ మెజార్టీతో గెలుస్తా : ఎంపీ ఉత్తమ్

కాంగ్రెస్‌లో ఆగని చేరికలు

**హుజూర్‌నగర్, నవంబర్ 22 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ 70స్థానాలకు పైగా గెలిచి సునామి సృష్టించి అధికారంలోకి వస్తుందని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుండి బీఆర్ఎస్ ముఖ్యప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, ..మిగతా 2లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సంపన్న వర్గాల పార్టీలు



బహుజనుల రాజ్యాధికారం కోసమే పుట్టిన పార్టీ బిఎస్పీ

అంబేద్కర్, కాన్షిరాం ఆశయాలతో ముందుకెళుతున్నాం

జానయ్యపై దాడి అగ్రకులాల అహంకారానికి అద్దం పడుతుంది

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో తెలంగాణలో అధికారం చేపడతాం

బిఎస్పీ ఎన్నికల ప్రచార సభలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి

వివరాలు.. 5లో

## బీజేపీ అంటేనే జూటా పార్టీ



కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలు తప్పవు

సద్ది తిన్న రేవు తలవాలె

కేంద్ర నిధులు తీసుకొస్తానన్న రఘునందన్‌రావు విఫలం

కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం

మంత్రి హరీష్‌రావు

5



## ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి చావుల రాజ్యం

తెలంగాణలో కరెంట్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు

దేశాన్ని రాష్ట్రాన్ని 55 సంవత్సరాలు వాళ్ల చేతులో పెట్టాం ఎం అభివృద్ధి జరిగింది

డిసెంబర్ 30న ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని చందర్‌రావుని అందర్నీ బస్సు ఎక్కి పంపిద్దాం : కేటీఆర్

5

### మంచిమాట

నిన్ను వద్దు అనుకోన్నోళ్ల
జ్ఞాపకాలను పునాదులతో
సహా కూల్చేసెయ్, కొత్త
ఆశయాలతో ఓ గొప్ప
సామ్రాజ్యమే నిర్మించుకో
ఆలస్యం అయినా పర్లేదు.

శుభోదయం

## ఏఐ సమాజానికి రక్షణగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. దీనిపై బాలీవుడ్ సెలబ్రెటీలతో పాటు రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. డీప్ ఫేక్ వివాదం నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ ఆందోళనను వెలిబుచ్చారు. ఇటీవల ప్రధాని గర్బా ఆడుతున్నట్లు డీప్‌ఫేక్ వీడియో వైరల్ అయింది. దీనిపై ఆయన మాట్లాడారు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ డీప్‌ఫేక్ అనేది ప్రస్తుతం భారత వ్యవస్థ ఎదుర్కొంటున్న అతిపెద్ద ముప్పుల్లో ఒకటిని, ఇది సమాజంలో గందరగోళానికి కారణమవుతోందని శుక్రవారం అన్నారు. ఈ సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. డీప్‌ఫేక్‌ల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను దుర్వినియోగం చేసే విషయంలో పౌరులు, మీడియా సిబ్బంది ఇద్దరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయితే వెంటనే ఫ్లాగ్ చేసి, వార్నింగ్ ఇవ్వాలని చాట్జీపీటి బృందాన్ని కోరినట్లు ప్రధాని వెల్లడించారు.

## ప్రధాని మోడీ చెడు శకునం

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ.. చెడుశకునం కారణంగానే భారత్ మ్యాచ్ ఓడిపోయిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎన్నికల కమిషన్(ఈసీ)కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది. మంగళవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో 'పనౌటీ' అని పిలిచారు. 'మన ఆటగాళ్లు దాదాపుగా ప్రపంచకప్ గెలుచుకున్నారు.. కానీ చెడు శకునం వారిని ఓడిపోయేలా చేసింది' అంటూ విమర్శించారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. ఆ వ్యాఖ్యలు సిగ్గుచేటని, అవమానకరమని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. రాహుల్ గాంధీ నిరాశకు, మానసిక అస్థిరతకు నిదర్శనమని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. తన జీవితంలో ఒక్కరోజు కూడా పనిచేయని 55 ఏళ్ల వ్యక్తి, అతని కుటుంబం దశాబ్దాలుగా భారత్ దేశాన్ని పరాన్న జీవులుగా మారి, అవినీతితో దోపిడి చేసిందని, వారి ప్రభుత్వం దేశాన్ని ఆర్థికంగా నాశనం చేసింది. కాంగ్రెస్ మోసగాళ్లకు, భారత శత్రువులకు, టెర్రరిస్టులకు మోడీ పీడకలగా మారడమే కారణం అని రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. 'అతను తన అసలు రంగు చూపించాడు, అతని తల్లి సోనియాగాంధీ అప్పటి ముఖ్యమంత్రి మోదీని 'మౌత్ కా సౌదాగార్' అని పిలిచిన తర్వాత గుజరాత్ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎలా మునిగిపోయిందో గుర్తుంచుకోవాలి' అని బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ అన్నారు. మరోవైపు కాంగ్రెస్ సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్ రాహుల్ గాంధీకి మద్దతుగా నిలిచారు.

## అహంకార సీఎం కేసీఆర్‌ను గద్దె దించాలి..

నల్గొండ, నవంబర్ 22 (మనం న్యూస్): తెలంగాణ ఎన్నికల సమయంలో దగ్గర పడుతుండటంతో పార్టీలన్ని ప్రచారంలో దూకుడు పెంచాయి. అలాగే మద్దుతుగా ఆయా పార్టీల జాతీయ నేతలు తెలంగాణలో పర్యటిస్తున్నారు. అలాగే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన బుధవారం నల్గొండలో ప్రచారం చేపట్టారు. నల్గొండ చేరుకున్న ఖర్గే.. మొదట ఫ్లోరైడ్‌తో పోరాడి చనిపోయిన అంశల స్వామికి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. అహంకార సీఎం కేసీఆర్‌ను గద్దె దింపాలని నల్గొండ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీకి బీజేపీ, హైదరాబాద్‌కు బీఆర్ఎస్ ఒక్కటే.. మోడీ, కేసీఆర్ పాలనలో పేదల జీవితాలు దుర్భరంగా మరాయని మండిపడ్డారు. ఇందిరమ్మ మహా నేత.. ఆమెపై కేసీఆర్ చేస్తున్న విమర్శలను నేను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. నాగార్జున సాగర్ లాంటి గొప్ప ప్రాజెక్ట్ ఇందిరా గాంధీ నిర్మించారని ఆయన గుర్తు చేశారు. నాగార్జున సాగర్ నిర్మాణం జరిగి ఉండకపోతే వరి సాగుకు తెలంగాణ ధాన్యాగారం అయ్యేదా? అని ప్రశ్నించారు. దేశంలో ఆహార ధాన్యాల కొరత తీర్చింది ఇందిరమ్మ అని ఖర్గే పేర్కొన్నారు.

## అవసరమైతే డీప్‌ఫేక్‌పై కొత్త చట్టం

### కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, నవంబర్ 22 : డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ సమాచార వ్యాప్తిని అరికట్టే దిశగా కేంద్రం చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే సోషల్ మీడియా సంస్థలతో కేంద్రం త్వరలో సమావేశం జరపనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఐటీశాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. కృత్రిమ మేథ(ఏఐ), డీప్‌ఫేక్ వంటి సాంకేతికతతో సృష్టించే నకిలీ సమాచారం నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. అవసరమైతే ఇందుకోసం కొత్త చట్టం తీసుకొస్తామని ఓ జాతీయ మీడియా సంస్థకు వెల్లడించారు. 'సాధికారత, వృద్ధి, సృజనాత్మకతకు ఏఐ బలమైన సాధనమే అయినప్పటికీ, కొంతమంది దాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న విషయాన్ని మర్చిపోవద్దు. టెక్నాలజీ సాయంతో వీరు నకిలీ, విద్వేషపూరిత సమాచారాన్ని వ్యాప్తి చేసి, సమాజంలో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ సమాచారం ప్రజల భద్రతకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇలాంటి వాటిని అరికట్టేందుకు ఇప్పటికే మేం ఐటీ నిబంధనలు తీసుకొచ్చాం అని రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. ఇటీవల కొందరు సినీతారల డీప్‌ఫేక్ వీడియోలు కలకలం రేపిన విషయం తెలిసిందే. దీనిపై ప్రధాని మోడీ కూడా గతవారం స్పందిస్తూ, డీప్ ఫేక్ వీడియోలు ఆందోళనకరమన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఈ నేపథ్యంలోనే చర్యలకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం.. గురు, శుక్రవారాల్లో సామాజిక మాధ్యమ సంస్థల ప్రతినిధులతో భేటీ కానుంది.

# 58 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలే

(మొదటిపేజీ తరువాయి)

ప్రసంగించారు. 15 ఏళ్ల పోరాటం తర్వాత తెలంగాణ రాష్ట్రం వచ్చాక పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా గుర్తించామని రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని సీఎం కేసీఆర్ అన్నారు.కారు గుర్తుకు ఓటేద్దాం సొంత పార్టీని గెలిపించుకుందామని సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తలోరకంగా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు రైతుబంధు పథకం అమలు ద్వారా ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవుతుంది దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రైతుబంధు పథకం ఉండాలా వద్దా అని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా ప్రజలను ప్రశ్నించారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో చూడండి కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఆ రాష్ట్రంలో ఐదు గంటలు మాత్రమే వ్యవసారంగానికి కరెంటు సరఫరా అవుతుందని అయితే ఇక్కడ తాము 24గంటలు నాణ్యమైన కరెంటు అందిస్తున్నామని సీఎం చెప్పారు. అందువల్ల ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో వజ్రాయుధమని ప్రజలు సరైన విధంగా ఆలోచించి సమర్థులని ఎన్నుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ధరణి పథకాన్ని రద్దుచేసికాంగ్రెస్ భూమాత పథకాన్ని తీసుకువస్తామని చెబుతోందని అయితే ఇది భూమాత నా భూ..మేతనా.. అని ప్రశ్నించారు.కాంగ్రెస్ అంటేనే పైరవీల రాజ్యమని సీఎం కేసీఆర్ విమర్శించారు. సేవాలాల్ సమాజం పైలెట్ రోహిత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలపడం ఆనందంగా ఉంది అని అన్నారు. బంజారాహిల్స్‌లో బంజారా ఉంది కానీ బంజారా జాతి వాళ్లు లేరు, సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకుందామని సీఎం కేసీఆర్ అన్నారు. వారి కోసమే బంజారాహిల్స్‌లో బంజారా భవన్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. 24 గంటల కరెంటు ఉండాలంటే రోహిత్ రెడ్డిని గెలిపించండి, రోహిత్ రెడ్డి గెలిస్తేనే ఎకరాకు రూ.16వేలు రైతుబంధు వస్తది అని అన్నారు. రోహిత్ రెడ్డి నిజాయితీకి నిలబడిన వ్యక్తి అని అన్నారు. బిజెపి నాయకులు ప్రభుత్వంపై కుట్ర పన్నితే ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి దాన్ని భగ్నం చేశారని వివరించారు. దీపావళి పండుగను ఎలా ఘనంగా జరుపుకుంటున్నామో రంజాన్ అదేవిధంగా జరుపుకుంటున్నామన్నారు. మైనార్టీలకు పెద్దపీట వేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదనీ, కాంగ్రెస్ మైనార్టీలను ఓటు బ్యాంకు గానే చూసిందనీ. విమర్శించారు.పది సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుంది తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు నీటి సమస్యలు ఏ విధంగా ఉండేవో గుర్తు చేసుకోండి అని అన్నారు. పక్క రాష్ట్రం కర్ణాటక పరిస్థితి ఇప్పుడు ఏమైంది.అక్కడ ఐదు గంటలు మాత్రమే కరెంటు వస్తుంది అని అన్నారు. అక్కడ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ నిలబెట్టుకుంటుందా అని ప్రశ్నించారు. నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధిని పల్లె పల్లెకు తీసుకువెళ్లామని తెలిపారు. తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా 24 నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తాండూర్‌కు అనేకసార్లు వచ్చాయన్నారు. ఇంతమంది ప్రజలను చూస్తుంటే తాండూరు గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని అర్థమైందనీ సీఎం కేసీఆర్ అన్నారు. తాండూర్‌లో జరిగిన సభలో సీఎం కేసీఆర్ స్థానిక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని పలు విధాలుగా ప్రశంసించారు. మంత్రి మహేందర్ రెడ్డి పెద్ద మనసుతో తాండూర్ స్థానాన్ని పైలెట్ రోహిత్ రెడ్డికి వదిలిపెట్టి భారీ మెజారిటీతో గెలిపిద్దామని తనతో చెప్పారని చెబుతూ ఆయన ఆశీస్సులు కూడా మనకు ఉన్నాయనీ మంత్రి మహేందర్ రెడ్డికి ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు. పైలట్ రోహిత్ రెడ్డి నిజాయితీకి నిలబడ్డ మనిషి అని బిజెపి వాళ్లు కుట్రలు చేస్తే వాటిని తిప్పి కొట్టిన వ్యక్తి రోహిత్ రెడ్డి అని సీఎం కేసీఆర్ ప్రశంసించారు. అందుకే రోహిత్ రెడ్డి వెనుకబడిన తాండూర్ ప్రాంతం అభివృద్ధికి ఏది అడిగితే అది కాదనకుండా నిధులు మంజూరు చేశానని సీఎం కేసీఆర్ వివరించారు. ఆయన వ్యక్తిగతంగా ఏది అడగలేదు. తాండూర్ ప్రాంతంలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి ఇక్కడ కొత్తగా పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. రోహిత్ రెడ్డి సభలో కోరిన కోరికలు ఢిల్లీ వెళ్లి తీర్చుకోవచ్చేవి కావు ఇక్కడే హైదరాబాద్ లోనే తీర్చుకుందామని సీఎం కేసీఆర్ పరోక్షంగా కాంగ్రెస్ విమర్శించారు. పైలట్ రోహిత్ రెడ్డి యువకుడు, స్థానికుడు, కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తి అని మీరు న్యాయం చేయండి కారు గుర్తుకు



ఓటు వేసి సొంత పార్టీని గెలిపించాలని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కోరారు. మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో తెలంగాణ కొత్త రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలయ్యాయని తెలిపారు.. పైలట్ రోహిత్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైన రోహిత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో. తాండూరు భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని తాండూరులో బీఆర్ఎస్‌కు బంపర్ మెజార్టీ వస్తుందని తెలిపారు సీఎం కేసీఆర్‌కు సమస్యలపై విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూరులో పీజీ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని, తాండూర్ ప్రాంతంలో కంది బోర్డును ఏర్పాటు చేయాలని, స్థానికంగా నాపరాల్ల గనులకు కరెంటు విషయంలో రాయితీ ఇవ్వాలని, రాయల్టీని తగ్గించాలని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరి కేశవరావు జాదవ్, స్పీకర్ మధుసూదన చారి, చేవెళ్లఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పర్యాద కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తం రావు, శ్రీశైల్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, వైస్ చైర్ పర్సన్ దీప, మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి, ఎంపీపీ బాలేశ్వర్ గుప్త (యాలాల), అనురాధ,(పెద్దేముల), జెడ్పీటీసీలు గౌడి మంజుల, సంధ్యారాణి, తాండూర్ మార్కెట్ కమిటి చైర్మన్ పర్సన్ వీణశ్రీనివాస్‌చారి, బీఆర్ఎస్‌పట్టణఅధ్యక్షులు అప్పూ(నయూం), ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోసం చేయడం కేసీఆర్ నైజం

(మొదటిపేజీ తరువాయి)

సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ వేదికగా రెండేళ్ల క్రితం జరిగిన దళిత గిరిజన దండోరాను విజయవంతం చేసి కేసీఆర్ పతనానికి పునాదులు వేస్తే నేడు శాశ్వతంగా పాతాళానికి తొక్కేందుకు ఉప్పెనలా తరలివచ్చిన మీ అందరికీ ధన్యవాదాలన్నారు. నిలకడ లేని చరిత్ర కేసీఆర్‌ది. గెలిపించిన ప్రజలను మోసం చేయడం ఆయనకు అలవాటు. సిద్దిపేటలో గెలిచి ఎంపిగా కరీంనగర్ వెళ్లాడు. అక్కడి నుంచి పాలమూరు వస్తే ఆ బిడ్డలు ఉద్యమానికి అండగా నిలిచి గెలిపిస్తే వారిని మోసం చేసి గజ్వేల్‌కు వచ్చాడు. ఇక్కడి ప్రజలు ఎంతో ఆశతో రెండుమార్లు గెలిపిస్తే నమ్మించి గొంతుకోశాడు. ప్రజల ఆశలు, ఆశయాలను మల్లన్న సాగర్‌లో ముంచాడన్నారు. మల్లన్న సాగర్ భూబాధితుల బతుకులు నేడు దీనంగా మారాయి. నాడు వారికి అండగా నేనే దీక్షలు చేశా. గజ్వేల్‌లో ఎలాగో ఓటమి తప్పదని కామారెడ్డి పారిపోయాడు. కానీ అసలైన వేటగాడు కామారెడ్డిలో ఉన్నాడన్న విషయాన్ని మరిచాడన్నారు. కాంగ్రెస్‌కు అండగా కామ్రేడ్‌లు సిద్ధంగా ఉన్నారు. కేసీఆర్ గజ్వేల్‌కు వచ్చినప్పుడు ఎలా ఉన్నాడు, ఇప్పుడెలా మారాడో ఆలోచించండి...కాళేశ్వరం పేరుతో చేపట్టిన ప్రాజెక్టుల కాలువలన్నీ కేసీఆర్ ఫామ్‌హౌజ్ కోసమే అన్న చందంగా మారాయన్నారు. కావేరి భాస్కర్‌రావు భూములను కాపాడేందుకు అమాయక రైతులను నట్టేట ముంచి భూములు లాక్కున్నాడన్నారు. కష్టపడి ధాన్యం పండిస్తే తేమ పేరుతో, తాలు పేరుతో క్వింటాల్‌కు కోత పేరుతో గిట్టుబాటు ధర ఇవ్వక అరిగోస పెడుతున్నాడన్నారు. కేసీఆర్ పండించిన ధాన్యానికి కావేరీ భాస్కర్‌రావు క్వింటాల్‌కు రూ.4250 ఎలా చెల్లిస్తాడు, ఈ భూముల్లో ఏమైనా బంగారం పండుతోందా... అవసరమైతే రైతులు పండించిన ధాన్యం, కేసీఆర్ పండించిన ధాన్యాన్ని ల్యాబ్‌కు పంపుదామన్నారు. దోచుకున్న లక్ష కోట్లను బరాబర్ వసూలు చేసే బాధ్యత నాది, కేసీఆర్‌ను ముమ్మాటికి ఓడించాలే, అంతటితో ఆగకుండా పొలిమేర దాటే వరకు తరమాలన్నారు. హైదరాబాద్ చుట్టూ అక్రమంగా దోచుకున్న పదివేల ఎకరాలకు వొంగోబెట్టి గుద్ది గుంజుకుందామన్నారు. గుక్కెడు బువ్వ చాలంటూ గజ్వేల్‌కు వచ్చిన కేసీఆర్ నేడు బకాసురుడయ్యాడన్నారు. ఎంత తిన్నా సరిపోదు.. భూములు, డబ్బులు తినడంలో బకాసురుడని, ప్రజలకేమీ చేయని, ఫామ్‌హౌజ్ నుండి బయటకు రాని కుంభకర్ణుడన్నారు. మరోసారి మోసపోయి కేసీఆర్‌ను గెలిపించారో ఇక చేతికి అందడు, తుపాకీ గుండుకు దొరకడన్నారు. ఇక రాబోయేది కాంగ్రెస్ సర్కారే, భూ బాధితులకు అండగా ఉంటాం, పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపుతానన్నారు. నేను గజ్వేల్‌కు వస్తున్నా అని తెలియగానే కేసీఆర్ కొడంగల్‌కు వెళ్లాడు. అక్కడి ప్రజలు మూతిమీద గుద్ది వెనక్కి పంపిన విషయాన్ని గమనించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా... ఆరు గ్యారంటీలు అమలు చేయడం వంద శాతం గ్యారంటీ అన్నారు.

## ఒళ్లు కొవ్వెక్కి మాట్లాడుతున్నావా..?

(మొదటిపేజీ తరువాయి)

గంగాధరకు వచ్చిన బండి సంజయ్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి అభ్యర్థి బొడిగె శోభతో కలిసి సంజయ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెటిఆర్‌కు కండకావరం తలకెక్కిందని, మీఅయ్య ఉద్యోగాలిస్తానంటాడు.. నువ్వేమో చెత్త నా కొడుకుల్లారా..? సన్నాసుల్లారా..? అంటూ బూతులు తిడుతావా..? అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో ఏ పార్టీ అధికారంలో వచ్చినా మధ్యంతర ఎన్నికలు తప్పవని సంజయ్ జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ గెలిస్తే కెసిఆర్ తన కొడుకును సీఎం చేస్తారని, అప్పుడు కవిత, హరీష్‌రావు, సంతోష్‌రావు ఊరుకుంటారా? వాళ్లంతా తలో పది మంది ఎమ్మెల్యేలను తీసుకుని వెళ్లిపోతే ప్రభుత్వం ఉంటదా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అందరూ సీఎంలే అని, ఒకరిని సీఎం చేస్తే మిగిలిన వాళ్లంతా ఎమ్మెల్యేలను వెంట బెట్టుకుని పార్టీని వీడతారని పేర్కొన్నారు. ఈ రెండు పార్టీల్లో ఏది అధికారంలోకి వచ్చినా ప్రభుత్వం అర్ధాంతరంగా కూలిపోవడం ఖాయమని, మళ్లీ ఎన్నికలు రావడం తథ్యమన్నారు. కేసీఆర్ పాలనలో సీఎం సహా మంత్రులు, ఎమ్మెల్యేలంతా ఫాంహౌజ్ లు కట్టుకున్నరు కేసీఆర్ కూడా 100 రూముల ప్రగతి భవన్ కట్టుకున్నారని, మరి నిలువ నీడలేని పేదలకు మాత్రం గూడు ఎందుకు కల్పించలేదని, వాళ్లు చేసిన పాపమేమిటని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం సంగతేమైంది? వడగండ్ల వానతో పంట నష్టపోతే ఇదే నియోజకవర్గానికి కెసిఆర్ వచ్చి ఇచ్చిన హామీ ఏమైందన్నారు. కరీంనగర్, చొప్పదండిలో రెండో స్థానం కోసమే బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ పడుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించి, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడే దిశగా చొప్పదండి నియోజకవర్గ ప్రజలు చేయూతనందిస్తూ, బిజెపి అభ్యర్థి బొడిగె శోభకు ఘన విజయాన్నందించాలని సంజయ్ విజ్ఞప్తి చేశారు.

# దళితులను మోసం చేసిన దగాకోర్ కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావుకు మద్దతుగా మందకృష్ణ మాదిగ దుబ్బాకలో రోడ్ షో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై ప్రధాని హామీ ఇచ్చిన అనంతరం ఎక్కడి నుండి బీజేపీకి మద్దతుగా ప్రచారం చేయాలని ఆలోచించి సామాజిక స్పృహ, సామాజిక సేవాభావం కలిగిన వ్యక్తి అయిన దుబ్బాక బీజేపీ అభ్యర్థి, నా సోదరుడు రఘునందన్‌రావు నుండే ప్రచారం మొదలు పెట్టాలని మోదీ సభ అనంతరం మొట్టమొదటి ప్రచారం దుబ్బాక నుండే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఎన్ని పార్టీలు బరిలో నిలిచినా గెలిచే పార్టీ భవితవ్యం కేవలం న్యూట్రల్ ప్రజలపైనే ఉందన్నారు. నాడు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలు నేటి తెలంగాణ వరకు తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా ఏ ఒక్క దళిత వ్యక్తికూడా బాధ్యతలు చేపట్టలేదని, కానీ రాష్ట్రంలో ఒక్కశాతం కూడా లేని అగ్రవర్ణాల వారు మాత్రం ముఖ్యమంత్రులుగా చెలామణి అవుతూ దళితులను అణిచివేతకు గురి చేస్తూ వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు అంబేద్కర్ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో మహిళలకు చట్ట సభల్లో స్థానం కల్పించాలని కోరగా ఏ ఒక్కరు ఒప్పుకోకపోవడంతో తన పదవికి రాజీనామా చేసి మహిళలకు చట్ట సభల్లో సమాన అవకాశం కోసం పోరాడాడని, నాడు మొదలు నిన్నటి వరకు ఎంతో మంది ప్రధానులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు మారినప్పటికీ మహిళల పట్ల సరైన ఆలోచన చేయలేదని, కానీ మహిళలకు సైతం చట్ట సభల్లో సరైన స్థానం కల్పించాలని అంబేద్కర్ తర్వాత ఆలోచించిన మహోన్నత వ్యక్తి భారత ప్రధాని నరేంద్ర మోదీయే అని కొనియాడారు. కాంగ్రెస్ హయాంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి ఉన్నతమైన స్థానాల్లో అవకాశం ఇవ్వలేదని, కానీ బీజేపీ హయాంలో మైనార్టీకి చెందిన అబ్దుల్ కలాం రాష్ట్రపతి అయ్యారని, నేడు ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంలో దళిత జాతికి చెందిన రామ్‌నాథ్ కోవింద్, గిరిజన జాతికి చెందిన ద్రౌపది ముర్ముకు అత్యున్నత స్థానాన్ని కల్పించి బీజేపీ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని సమాజానికి చాటి చెప్పారన్నారు. మందకృష్ణ మాదిగ ఏ ఒక్క వర్గానికి వ్యతిరేకం కాదని, మాల మాదిగ జాతితోపాటు సమాజంలోని అన్ని వర్గాలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన బడిన హక్కులు, ప్రభుత్వాల నుండి రావాల్సిన ఫలాలు అందరికీ సమానంగా అందాలన్నదే తన లక్ష్యమన్నారు. అందులో నుండి పుట్టుకొచ్చినవే నాడు వైఎస్ఆర్ హయాంలోని ఆరోగ్యశ్రీ, వృద్ధులకు పింఛన్ వంటి పథకాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌కు తానే స్వయంగా నిమ్మరసం తాగించి దీక్ష విరమింపజేసినప్పటికీ దళితులను కేసీఆర్ తీరని అన్యాయం, మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే దళిత వ్యక్తిని సీఎం చేస్తానని చెప్పి కనీసం మంత్రి వర్గంలో కూడా చోటివ్వకుండా అవమానానికి గురి చేశారని ఆరోపించారు. నేడు తెలంగాణ ప్రజలు పడుతున్న బాధలను చూసి గ్రహించిన ప్రధాని మోదీ మాదిగ రిజర్వేషన్ పోరాటానికి మద్దతుగా స్వయంగా హైదరాబాద్‌కు హాజరై ఎస్సీ వర్గీకరణ చేసేందుకు హామీ ఇచ్చారన్నారు. మన బతుకులు మారాలన్నా, అగ్రవర్ణాల ఆధిపత్య పోరు తగ్గాలన్నా బీజేపీకి ఓటేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనాభా దామాషా ప్రకారం 50శాతం ఉన్న బిసిలు, 18శాతం పైగా ఉన్న ఎస్సీలు ఎందుకు ముఖ్యమంత్రులు కావడం లేదో మనమంతా ఒక్కసారి ఆలోచించుకోవాలని, ఈసారి బీజేపీకి అవకాశం ఇచ్చి దుబ్బాకలో రఘునందన్‌రావును గెలిపించుకొని బీజేపీ గెలుపును ఇక్కడి నుండే మొదలు పెట్టాలన్నారు. తదనంతరమే బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి బిసిని ముఖ్యమంత్రి చేయడం ఖాయమని, తర్వాత దళితులకు తగిన స్థానం దక్కుతుందన్నారు. కావున ప్రతి బిసి, ఎస్సీ, ఎస్టీలందరూ ఈసారి తమ ఓటు హక్కును కమలం పువ్వు గుర్తుకు ఓటేసి రఘునందన్‌రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ సునామి సృష్టిస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

సొసైటి డైరెక్టర్లు, మార్కెట్ కమిటీచైర్మన్లు, ఉద్యమకారులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పానుగంటి వెంకన్న, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు పిట్టల రవి వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ.. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 50వేల మెజార్టీతో గెలుస్తానని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సుముచిత స్థానం కల్పిస్తానని ముఖ్యనాయకులు, కార్యకర్తలు కొత్తగా వచ్చిన వారిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం అవినీతి అక్రమాలకు అడ్డగా మారిందని తన హయాంలో జరిగిన అభివద్దే తప్ప బీఆర్ఎస్ పాలనలో జరిగింది ఏమి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ, రాహుల్‌గాంధీల నాయకత్వంలో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా 6గ్యారెంటి స్కీంలు అధికారంలో వచ్చిన మొదటి నెలలోనే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ముఖ్యనాయకులు యరగాని నాగన్న, అల్లం ప్రభాకర్‌రెడ్డి, సాముల శివారెడ్డి, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, ఎండీ. నిజాముద్దిన్, ఈడుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, రెక్కల ఆదినారాయణరెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, ఎస్‌కే. సైదా, కౌన్సిలర్లు కస్తాల శ్రావన్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి, వేముల వరలక్ష్మీనాగరాజు, వెలిదండ సరితవీరారెడ్డి, కారెంగుల విజయవెంకటేశ్వర్లు, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రిభాస్కర్, యడ్ల విజయ్, కడియాల రామకృష్ణ, కోలపూడియోహాన్, కుక్కడపు మహేష్, ఎస్‌కే.సైదాలు పాల్గొన్నారు.

## ఖమ్మం వన్ టౌన్ నా గుండెకాయ

ఖమ్మం, నవంబర్ 22 (మనం బ్యూరో): ఖమ్మం నగరంలోని 23, 41వ డివిజన్ నందు ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ రోడ్ షో చేపట్టారు. ఈ సందర్భంగా ప్రచార వాహనం మీదగా ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం మహర్దశ పడుతుందని, ఇంత అభివృద్ధి చెందుతుందని ఊహించారా.. గతంలో నగరంలో ప్రతి నిత్యం ట్రాఫిక్ జామ్ అయ్యేవి.. దుర్భరమైన ప్రాంతాన్ని నేడు మనం అద్భుతంగా చేసుకున్నామన్నారు. మన ముస్తఫా నగర్ జంక్షన్ని.. మూడు కూడళ్లు కలిసే చోట అబ్దుల్ కలాం విగ్రహన్ని ఏర్పాటు చేసుకున్నాం.. ముస్తఫా నగర్ ప్రధాన కూడలిలో గుర్రాలు, ఏనుగుల స్టాచూలు.. లైటింగ్లతో ఈ ప్రాంతాన్ని సుందరంగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసుకున్నం. అంతర్గత రోడ్లు వేసుకున్నం డ్రైనేజీలు నిర్మించుకున్నాం. సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్లు.. ధంసలాపురం ఫ్లైఓర్ బ్రిడ్జి, సెంట్రల్ లైటింగ్ వెలుతురుతో ధగ ధగ మెరిసే పోయేలా రోడ్లు వేసుకున్నామన్నారు. మన ఆడబిడ్డలు బిందె పట్టుకుని మంచినీళ్ల కోసం బయటికి పోకుండా ట్యాపులు ఏర్పాటు చేసినం.. గతంలో 25వేల నల్ల కలెక్షన్లు ఉండే.. ప్రస్తుతం 75వేల నల్ల కలెక్షన్లకు పెట్టించినం.. జనరేటర్లు, ఇన్వేటర్లు కన్వేటర్లు అన్ని మాయమైపోయినయ్.. 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్నం.. ముస్తఫా నగర్ అభివృద్ధి గాని, బ్రిడ్జి గాని అన్ని రంగాల్లో ఖమ్మం అభివృద్ధి చేసి మెరిసేలా చేశానన్నారు. ఖమ్మం అంటే నా మార్క్ ఉంది. ముస్తఫా నగర్ ప్రాంత మైనార్టీ సోదరులందరూ నన్ను ఆశీర్వదించి మరొకసారి కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వన్ టౌన్ ప్రాంతం.. నా గుండె కాయ లాంటిది.సీఎం కేసీఆర్ హయాంలో రూ.3000 కోట్లు నిధులు తీసుకొచ్చిన... కేటీఆర్ ముఖ్యమంత్రి అయితే రూ.30వేల కోట్ల నిధులతో ఖమ్మంను తీసుకొచ్చి బెస్ట్ సిటీగా చేస్తానన్నారు. మీ అజయన్నను మరొకసారి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావును గతంలో కేసిఆర్ పిలిచి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి కట్టబెడితే.. నేడు ఆయననూ మోసం చేసిండు.. మోసం చేసే వారిని ప్రజలు నమ్మరు.. వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ఒక పూట తక్కువ తింటాం

- రైతును కాపాడుకుంటాం
- తలసరి ఆదాయంలో అగ్రభాగం
- కాంగ్రెస్, బీజేపిలకు ఓటేస్తే మీటర్ పెట్టుమన్నట్టే
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట, నవంబర్ 22, మనం న్యూస్: ప్రతినిధిః దేశంలో రైతుపక్ష పాతి ఒకే ఒక్కడు కేసీఆరేనని మరోసారి సుస్పష్టమైంది. వ్యవసాయాన్ని స్థిరీకరించడమే లక్ష్యంగా రైతుల బాగుకోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ అవసరమైతే ఒక పూట తక్కువ తినైనా సరే రైతును కాపాడుకుంటామన్న కేసీఆర్ మాటే నిజమని సాక్షాత్తు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామనే చెప్పినందుకు ఆమెకు ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. నిజం నిలకడ మీద గెలుస్తుందన్నట్లు విద్యుత్ మోటార్లకు మీటర్లు పెడితేనే ప్రతి ఏటా ఏడున్నర వేల కోట్లను ఇస్తామని చెప్పినా కేసీఆర్ ఒప్పుకోలేదని, నిర్మలా సీతారామన్ కుండబద్దలు కొట్టినట్టు చెప్పి ఇటు రాష్ట్ర బీజేపి నాయకత్వానికి చెంప చెల్లుమనిపించేలా స్పష్టం చేసిందన్నారు. బుధవారం నాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. నిర్మలా సీతారామన్ మాటలతో బీజేపి బండారం బయట పడడంతోపాటు కాంగ్రెస్ వైఖరీ స్పష్టమైందన్నారు. ఇప్పటికే దేశంలో 12 రాష్ట్రాల్లో విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టి కేంద్రం నుండి నిధులు పొందుతున్నారని, కేంద్రం మీటర్లు పెట్టమన్నా పెట్టకుండా 69 లక్షల రైతుల బతుకే ముఖ్యమని 25 వేల కోట్లను నిరాకరించిన నిఖార్సైన రైతుబిడ్డ కేసీఆర్ అన్నారు. ఇప్పటికే మోటార్లకు మీటర్లు పెట్టేందుకు రాజస్థాన్ ఏటా రూ.13,300 కోట్లు తీసుకుంటుందని, హిమాచల్ ప్రదేశ్ మీటర్లు పెట్టిందని, కర్ణాటకలోనూ మీటర్లు




పెడతామంటూ అసెంబ్లీలో తీర్మానం చేశారని గుర్తు చేశారు. తెలంగాణలో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ నాయకులు ఐదు గంటల విద్యుత్, మూడు గంటల విద్యుత్, రైతుబంధు ఎందుకు, 10 హెచ్‌పి మోటర్లంటూ ఒక వైపు మాట్లాడుతూ మరో వైపు 24 గంటలు ఇస్తామంటూ బొంకుతున్న కాంగ్రెస్ నాయకులు కర్ణాటకలో ప్రవేశపెట్టిన అసెంబ్లీ తీర్మానానికి సమాధానం ఏం చెప్తారన్నారు. కేంద్ర ప్రభుత్వం 1.33 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి మీ వాటా మీటార్లు పెట్టుకొని తీసుకోమన్నా రూ. 25 వేల కోట్లు అక్కరలే అంటూ 69 లక్షల రైతుల పక్షాన నిలిచామన్నారు.కాంగ్రెస్, బీజేపిలకు ఓట్లు వేయడమంటే మోటార్లకు మీటర్లు పెట్టేందుకు అంగీకారం తెలిపినట్లే అన్నారు. రైతుల బాగు కోసం కేసీఆర్ పరితపిస్తున్నాడని, రైతును కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపైనే ఉందన్నారు. తెలంగాణ అప్పులపాలైందని అభివృద్ధి చెందలేదంటున్న వారు గతంలో కంటే నేడు రెండున్నర రెట్లు తలసరి ఆదాయం పెరిగిందని, తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రభాగంలో ఉందన్నారు. ఢిల్లీలో ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూనే ఇక్కడ విమర్శలు చేయడం సిగ్గుచేటని తొమ్మిదిన్నరేళ్లలో వందల లక్షల కోట్లు అప్పులు చేసిన కేంద్రం గురువింద చందంగా రాష్ట్ర ప్రభుత్వానికి నీతులు చెప్పడం సిగ్గుచేటన్నారు. దేశంలోని 22 రాష్ట్రాల కంటే తక్కువ అప్పులు తీసుకున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, ఎన్నికల కోసం అబద్ధాలు ఆడరాదన్నారు. ఇప్పుడిప్పుడే బాగుపడుతున్న తెలంగాణపై పెత్తనం చెలాయించేందుకు ఢిల్లీ నుండి వస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్పోరేట్ కంపెనీల అప్పులను మాఫీ చేస్తున్న కేంద్రం రైతుల అప్పులను మాఫీ చేసేందుకు మాత్రం మనసు రావడం లేదన్నారు. బీజేపి పాలనలో రూపాయి విలువ తగ్గింది, సిఫాయి విలువ తగ్గింది, సిలిండర్ రేటు పెంచారు, పాలరేటూ పెంచారు, ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతామంటున్నారు. మోటార్లకు మీటర్లు పెడతామని ఎక్కడ రాసారంటూ కొంతమంది నేతలు ఎగిరారని, అంతటితో ఆగకుండా రుజువు చేస్తే ముక్కు నేలకు రాస్తాం, సన్యాసం తీసుకుంటామన్నారు... ఆధారాలతో సహా నిరూపించేందుకు తాను సిద్ధం...చర్చకు వస్తారా అని సవాల్ విసిరారు. కర్ణాటక నుండి ప్రచారానికి లీడర్లు, డబ్బు, నకిలీ లిక్కర్ వస్తుంది జాగ్రత్తగా ఉండాలన్నారు. అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల చొప్పున తొమ్మిదేళ్ల పాలనలో 18 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయాలి, వారెన్ని చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 8 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తే తెలంగాణలో ఒకటిన్నర లక్షల ఉద్యోగాలిచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే చిరుద్యోగులకు జీతాలు ఆలస్యంగా వస్తున్నాయని, రాబోయే రోజుల్లో ఇలాంటి పరిస్థితి ఉండబోదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, కేసీఆర్ హయాంలో ఆకస్మిక తనిఖీల పేరుతో వేధింపులు, సస్పెన్షన్‌లు లేవని, ప్రమోషన్ మూడు సంవత్సరాల వ్యవధిని రెండేళ్లకు తగ్గించామన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ రాష్ట్రం ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తాం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు



మధిర, నవంబర్ 22, (మనం న్యూస్): దేశంలో ఎక్కడా లేనివిధంగా దళితుల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు దళిత బంధు పథకాన్ని సృష్టించిన ఏకైక నాయకుడు కేసీఆర్ ని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. బుధవారం నాడు మధిర మండలంలోని అల్లినగరం బయ్యారం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, నిరంతరం విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్, ఆసరా పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ కేసీఆర్ గెలవాలన్నారు. మధిర ప్రజల ఓట్లతో గెలిచి తన స్వార్ధ రాజకీయాల కోసమే పరిమితమయ్యే బట్టి విక్రమార్కకి ఈ ఎన్నికల్లో మధిర ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు అలానే కారు గుర్తుపై ఓటు వేసి ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీని మధిరలో గెలిపించుకుంటే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావూరి.శ్రీను, రంగిశెట్టికోటేశ్వరరావు, గుర్రం రామారావు, రాయపట్నం సర్పంచి నంద్రు సుశీల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ,నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## గిరిజన సమన్వయ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఎర్రబెల్లి

- పెద్ద ఎత్తున హాజరైన గిరిజన ప్రజలు, టిఆర్ఎస్ శ్రేణులు
- కార్యక్రమంలో సాంస్కృతిక నత్యాలు, పాటలతో అలరించిన జానపద కళాకారులు



పాలకుర్తి/తొర్రూర్, నవంబరు 22, మనం న్యూస్ : తొర్రూరు పట్టణ కేంద్రంలో గిరిజన సమన్వయ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో గిరిజనులను ఉద్దేశించి మంత్రి ఎర్రబెల్లి దయాక ర్ రావుమాట్లాడుతూ కేసీఆర్‌కు ముందు తండాల పరిస్థితి ఏందీ..? ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో ఆలోచన చేయాలని, ఆనాడు తాగునీళ్ల కోసం ఎంత కష్టపడ్డారో చూడాలన్నారు. ఇవాళ తాగునీటి కష్టాలు లే వని, మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి మంచి నీళ్లు ఇస్తు న్నామన్నారు, 2009 లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో తాండాలను గ్రామ పంచాయతీలు చేస్తామని పెట్టిందని మరి చేసిందా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత అన్ని తాండలను గ్రామ పంచాయతీలు చేశారన్నారు. విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు, రిజర్వేషన్లతో ఎంతో మంది గిరిజన బిడ్డలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారన్నారు మ ళ్లీ కేసీఆర్ వస్తే గిరిజనబంధు ఇస్తారన్నారు. గ్రామ పంచాయతీలు కొ త్తవి కట్టుకుంటున్నామని, అలాగేఎన్నికల్లో గెలువగానే ప్రతి రేషన్‌కా ర్డు ఉన్న వారికి సన్న బియ్యం ఇస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.400 ఇస్తామన్నారు. మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ ఒక్కవైపు ఉంటే.. మాట తప్పని కేసీఆర్ ఒకవైపు ఉన్నారన్నారు. మీరంతా సేవాలాల్, కొమ రం భీం వారసులని అందరూ సరైన ఆలోచన చేసి ఓటు వేయాలని కోరారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. ఎర్రబెల్లి దయాక ర్ రావు గారు చేసిన అభివద్ధి వల్లనే పాలకుర్తి నియోజకవర్గంలో భూ ముల రేట్లు అధికంగా పెరిగాయని అదేవిధంగా పాలకుర్తి నియోజక వర్గం నలు వైపులా త్రాగు నీరు, సాగునీరు కొరత లేదంటే అది ద యాకర్ రావు కషి వల్లే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు మ ధ్యలో వచ్చి మధ్యలోనే వెళ్లిపోతారని, వాళ్ళు కూడా ఈ మధ్య జై కె సీఆర్ అనే అంటున్నారని ఆమె అన్నారు. కాబట్టి నేనున్నా అంటూ మీ ముందుకు వచ్చి సాయం చేసే మీ దయన్నను మళ్ళీ భారీ మెజా ర్టీతో గెలిపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధీ నాయక్, రాజేష్ నాయక్, కాలు నాయక్, నెహ్రు నాయక్, సరస్వతి, బుల్లి, జాటోత్ ప్రవీణ్, నాయక్ సంతోష్ నాయక్, సురేష్ నాయక్, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.



## డేరా బాబాలను కొంటే గెలవలేవు

- ప్రజల మనసు గెలవాలి
- పద్మారెడ్డిపై మైనంపల్లి రోహిత్ ఘాటు వ్యాఖ్యలు



పాపన్నపేట, నవంబర్ 22, మనం న్యూస్: ఎంతమంది డేరా బాబాలను కొన్నా తనపై ఓడిపోవవడం ఖాయమని, ఎన్నికల్లో గెలవాలంటే కొనాల్సింది డేరా బాబాలాంటి నాయకులను కాదని, ప్రజల మనసును గెలవాలని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ పద్మాదేవేందర్‌రెడ్డిని విమర్శించారు. బుధవారం పాపన్నపేట మండల పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్రవహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో రోహిత్‌కు మహిళలు మంగళహారతులతో యువకులు బాణాసంచాలు కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన వాడవాడలా తిరుగుతూ చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లును విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి సుమారు 200 మంది చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేరా బాబాల్లాంటి వందమంది నాయకులను డబ్బులతో కొన్నా మెదక్ ప్రజల ఆత్మగౌరవాన్ని కొనలేవని, ఎన్నికల్లో గెలవాలంటే ప్రజల మనసు గెలవాలని సూచించారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే కనీసం కార్యకర్తలు చనిపోయినా అటు వైపు తొంగిచూడలేదని, కార్యకర్తలకు ఆపద వస్తే పట్టించుకోని ఎమ్మెల్యే తను ఎమ్మెల్యేగా గెలవడానికి మాత్రం గడపగడపకు తిరగడం సిగ్గుచేటన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, ఎన్నికలు వచ్చినపుడే మాత్రమే గ్రామాల వైపు తొంగి చూడడం ఆమె నైజమన్నారు. మెదక్ అభివృద్ధికి ఆటంకంగా మారిన ఎమ్మెల్యేకు మెదక్ ప్రజల ఉసురు తగులుతుందని, పద్మాదేవేందర్‌రెడ్డికి ఇవే చివరి ఎన్నికలని జోస్యం చెప్పారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని, పేద ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. అంతకుముందు మండల సీనియర్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ కక్షపూరిత రాజకీయాలు సరికాదని, తనను మాత్రమే టార్గెట్ చేస్తే భరిస్తానని, తనను నమ్ముకున్న ప్రజలను టార్గెట్ చేస్తే మాత్రం తిప్పి కొడుతామన్నారు. తనపై మండలంలో పై చేయి సాధించడం కోసం చేస్తున్న విపరీత ప్రయత్నాలు ఫలించవన్నారు. ప్రజలందరూ తమ వైపు ఉన్నారని, నమ్ముకున్న ప్రజల సహకారం ఉన్నన్ని రోజులు తననేమీ చేయలేరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, మల్లంపేట సర్పంచ్ బాపురెడ్డి, పాపన్నపేట ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు బాబర్, జంగం రాములు, వడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ యూత్ నాయకులు



పాలకుర్తి, నవంబర్ 22, మనం న్యూస్ : పాలకుర్తి మండ లంలోని లక్ష్మినారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు 20 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరరు వారికి తెలం గాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణభివద్ధి శాఖ మంత్రి ని యోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాక ర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్ర బెల్లి ఉషా దయాకర్ రావు సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## హరీష్‌రావు వెంటే మేమంతా

- పలు పార్టీల నుంచి బిఆర్ఎస్‌లోకి
- త్రెడ్ చిత్రానికి హరీష్ ఫిదా
- పలు సంఘాల సంపూర్ణ మద్దతు



సిద్దిపేట, నవంబర్ 22, మనం న్యూస్: మేమంతా హరీష్‌రావు వెంటే అంటూ సిద్దిపేటలోని పలు సంఘాలు మూకుమ్మడి మద్దతును ప్రకటిస్తున్నాయి. సిద్దిపేట అభివృద్ధిని ఆకాశమంత ఎత్తుకు తీసుకువెళ్తున్న హరీష్‌రావుకు రికార్డు మెజార్టీ ఇవ్వడంలో తాము భాగస్వామ్యమవుతామంటూ ఆయా పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారు. కొంత మంది గంపగుత్తగా మద్దతు పలుకుతుండగా సిద్దిపేట ఎంటర్టైనర్, యూట్యూబ్ ఛానల్ యువకులు వినూత్న రీతిలో 5 కి.మీ.ల పొడవు, 4 వేల మలుపులతో రూపొందించిన త్రెడ్ చిత్రాన్ని హరీష్‌రావుకు అందజేయగా చిత్రాన్ని చూసి హరీష్ ఫిదా అయ్యారు. సిద్దిపేటలోని హరీష్‌రావు నివాసంలో బీజేపి జిల్లా అధికార ప్రతినిధి కొండూరి మహేష్, బీజేవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు సాయి వెంకట్‌లు మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. వీరితో పాటు కొండూరు సతీష్, అజీజ్, రాము, అరవింద్, రమేష్‌లు బిఆర్ఎస్‌లో చేరారు.

### నిలువెత్తు అభిమానం



సిద్దిపేట ఎంటర్‌టైనర్ ఛానల్ యూట్యూబ్ నిర్వాహకులు వినూత్న రీతిలో రూపొందించిన త్రెడ్ ఆర్ట్ చిత్రాన్ని హరీష్‌రావుకు బహుకరించారు. సిద్దిపేట కీర్తిని ఎల్లలు దాటించడమే కాకుండా క్రీడల్లో అభివృద్ధి చేస్తున్నందుకు గాను రెండు వారాలు శ్రమించి యువకులు ఆరు మీటర్ల సైజ్ ఉన్న త్రెడ్ చిత్రాన్ని హరీష్‌రావుకు అందించగా హరీష్‌రావు ఫిదా అయ్యారు.

### లంగర్ బీడి కంపెనీ మద్దతు



మేమంతా హరీష్‌రావు వెంటే అంటూ సిద్దిపేటలోని లంగర్ బీడి కంపెనీలో పని చేస్తున్న కార్మికులు బిఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు స్థానిక కౌన్సిలర్ వరాల కవిత సురేష్‌లకు మద్దతు పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ టేకేదార్లు, ప్యాకర్లకు గత ప్రభుత్వాలు చేసిందేమీ లేదని, ఎన్నో సంక్షేమ పథకాలను కార్మికుల కోసం అందిస్తున్న హరీష్‌రావుకు మద్దతుగా ఉంటామన్నారు.

### డిజే యూనియన్ మద్దతు

సిద్దిపేట డిజే యూనియన్ సభ్యులు సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావుకు యూనియన్ తరుపున మద్దతు ప్రకటించారు. ఈసారి ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు హరీష్‌రావుకేనని, ఆయనను భారీ మెజార్టీతో గెలిపించడంలో తమ సంపూర్ణ మద్దతు అందిస్తామన్నారు. ఈ మేరకు మద్దతు పత్రాన్ని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డికి అందించారు.



**FORMAT C-1**

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name & Address of Candidate : **SINGAPURAM INDIRA** 9-139, SC Colony, St. Ghanpur, Dist. Jangaon
Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS PARTY**
Name of Election : Telangana State Legislative Assembly-2023
Name of Constituency : 99-GHANPUR (STATION) SC LEGISLATIVE ASSEMBLY CONSTITUENCY

I, **SINGAPURAM INDIRA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

| Sl No. | Pending cirminal cases | | | Details about cases of conviction for criminal offence. | |
|---|---|---|---|---|---|
| | Name of court | Case No. and status of case | Section (s) of Acts concerned and brief Description of offence (S) | Name of Court & Detail(s) of orders imposed | Description offence(s) & Punishment |
| 1 | Principal Junior Civil Judge cum Judicial First Class Magistrate at Jangaon. | F.I.R. No. 222/2018 of P.S. Raghunathpally vide C.C.No. 251/2019. | Sec. 188 I.P.C. | -Nil- | -Nil- |
| 2 | XII Addl. Chief Metropolita Magistrate at Hyderabad city. | FIR No. 46/2020 of P.S. CCS Hyderabad. | Sec499 R/w. Sec.34 of I.P.C. | -Nil- | -Nil- |
| 3 | Judicial First Class Magistrate at Jungaon. | FIR No. 116/2023 of P.S. Velair. | Sec. 171E, 118 R/W. Sec.34 I.P.C. & Sec. 133 OREURPA | -Nil- | -Nil- |

**SINGAPURAM INDIRA**
INDIAN NATIONAL CONGRESS PARTY
99-GHANPUR (STATION) SC
LEGISLATIVE ASSEMBLY CONSTITUENCY

# దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది

- పనిచేసే వారికి పట్టం కట్టండి..ఆదమరిచి కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్లీ ఆకలి బతుకులే
- పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది
- ఆలోచించండి..ఆగంకాకండి
- అధికార దాహంతో కాంగ్రెస్ బిజెపి పార్టీలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి
- దమ్ముంటే కాంగ్రెస్ బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇచ్చిన హామీలు నెరవేర్చి ఇక్కడికి రావాలి
- 60 ఎండ్లు అవకాశమిస్తే ఏమిచేయని కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఒక్కసారి అవకాశం ఇవ్వండని కల్లబొల్లి మాటలు చెప్తున్న వారిని తరిమికొట్టాలి
- డిసెంబర్ మూడు తర్వాత కాంగ్రెస్, బిజెపిల అడ్రస్ తెలంగాణలో ఉండదు







- నియోజకవర్గంలో ఊర్ల పేర్లు తెలవని ప్యారాషుట్ నాయకులు వచ్చిండ్లు
- వాళ్ళు పరకాల ప్రజలకు ఏం చేశారని ఓట్లు అడుగుతున్నారో చెప్పాలి
- బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, నవంబర్ 22, మనం న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని పరకాల పట్టణం 4,16,3,17,18,19,20 వార్డుల లో పరకాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ముసలమ్మకు అండగా నిలిచి పెద్ద కొడుకైన కేసీఆర్ ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాలని కొనియాడారు. దేశంలో ఏ సర్వే చేపించిన కేసీఆర్ సంక్షేమ పథకాలు, తెలంగాణ రాష్ట్ర పల్లెళ్లు, పట్టణాలు మొదటి స్థానంలో ఉంటున్నాయని అన్నారు. పరకాలలో ఒక్కసారి పోటీ చేసిన వారు మళ్ళీ నియోజకవర్గంలో కనిపించడం లేదని, ఇప్పుడు మళ్లీ నియోజకవర్గంలో ఊర్ల పేర్లు తెలవని ప్యారాషుట్ నాయకులు మళ్లీ వచ్చారని, వారు పరకాల ప్రజలకు ఏం చేశారో చెప్పి ఓట్లడగాలని అన్నారు. అభివద్ధి చేస్తున్న క్రమంలో ఆగం కావద్దని, ఆలోచించాలని అభివద్ధి కొనసాగాలంటే మళ్ళీ కేసీఆర్ రావాలని కోరారు.ప్రజలు బాగుంటే చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ గహలక్ష్మి బిల్లులు,రైతుబంధు డబ్బులు,సంక్షేమ పథకాలు ఆపాలని ఎన్నికల కమిషన్‌కో లేఖ రాసింది ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రజల బాగుండాలనే ఆలోచన కాంగ్రెసోళ్లకు ఉంటే ఎన్నికల కమిషన్‌కి లేఖ ఎందుకిచ్చారని ఓట్లకొచ్చిన ఆ పార్టీ నాయకులను నిలదీయాలని అన్నారు. నెలలో గహలక్ష్మి పథకం ద్వారా కట్టిన ఇళ్లకు డబ్బులు చెల్లిస్తామని అన్నారు. ఇక బీజేపీ వాళ్ళేమో మనల్ని నూకలు తినమని అంటున్నారని, మనం పండించిన పంట, మనం సంపాదించిన సంపద మన తెలంగాణ రాష్ట్ర ప్రజలకే దక్కాలని, బీజేపీ గుజరాతిలకు కాదని, డిల్లీ వాళ్లకు కాదని అన్నారు. 60 ఎండ్లు అధికారం ఇస్తే ప్రజలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఒక్క సారి అవకాశం ఇవ్వండని కల్లబొల్లి మాటలు నమ్మి మోసోవద్దని సూచించారు. దమ్ముంటే కాంగ్రెస్ బిజెపి పార్టీలు అధికారం లో ఉన్న రాష్ట్రాలలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఇక్కడికి రావాలని అన్నారు. అధికార దాహంతో కాంగ్రెస్ బిజెపి పార్టీలు చేస్తున్న కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో ఓటు అనే ఆ యుధంతో ప్రజలు ఆ పార్టీలకు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజల మద్దతు ఉందని మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయ మని అన్నారు. మొదటి ఈవీఎం బాక్స్‌లో మూడోవ నెంబర్ మీద కారు గుర్తు నా యొక్క ఫోటో ఉంటుందని అది చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల కేసీఆర్ భీమా, రూ 400 లకే వంట గ్యాస్ సిలెండర్, ఆసరా పెన్షన్లు 5016 కు పెంపు, మహిళలకు ప్రతి నెల 3000 భతి, పేదలకు ఇండ్ల స్థలాలు, అస్సైన్డ్ భూములను ఆక్షలు ఎత్తివేత, అనాధ పిల్లల కోసం ప్రత్యేక పాలసీ, రైతుబంధు ఎకరాకు 16000, ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ, దివ్యాంగులకు 6016 ల పెన్షన్, ఆరోగ్య శ్రీ పరిమితి 15 లక్షలకు పెంపు, మైనార్టీ సంక్షేమం మరింత పెంపు, స్వశక్తి మహిళ గ్రూపులకు భవనాలు, అగ్రవర్ణ పేదలకు గురుకులాల ఏర్పాటు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వొడితల సతీష్ బాబుకు శాసనసభ్యునిగా హ్యాట్రిక్ విజయాన్ని అందించండి

- మంత్రి కేటీఆర్



భీమదేవరపల్లి, నవంబర్ 22, మనం న్యూస్ : బిఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి రోడ్ షో కార్యక్రమానికి ముఖ్య అతిథి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై నియోజకవర్గ అభ్యర్థి వొడితల సతీష్ బాబు శాసనసభ్యునిగా హ్యాట్రిక్ విజయాన్ని అందించి కెసిఆర్ ను హట్రిక్ ముఖ్యమంత్రిగా చేయడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. సతీష్ బాబు కెసిఆర్‌కి పెద్దకొడుకు లాంటివాడని ఈసారి ఆయనకు విజయాన్ని అందిస్తే గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి లక్ష ఎకరాలకు నీటిని అందించే బాధ్యత తీసుకుంటాడని అంతేకాకుండా గత తొమ్మిది సంవత్సరాలలో 9,075 కోట్లు అభివద్ధి చేశాడని కరపత్రాన్ని కూడా ముద్రించి తన చిత్తశుద్ధిని చాటుకున్నాడని పొన్నం ప్రభాకర్ లాంటి వారి మాటలు నమ్మవద్దని కరీంనగర్‌లో చెల్లని రూపాయి హుస్నాబాద్‌లో ఎలా చెల్లుతుందని విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, హుస్నాబాద్, సైదాపూర్ మండలాల నుంచి విరివిగా కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో వోడితల సతీష్ బాబు, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, వోడితల ఇంద్రనీల్, హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, భీమదేవరపల్లి జెడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, ప్రచార కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## మంత్రి దయాకర్ రావు గెలుపునకు మద్దతు పలికిన ఆంజనేయ భక్తులు



పాలకుర్తి, నవంబరు 22, మనం న్యూస్ : మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన శ్రీరామ ఆంజనేయ భజన భక్తులు మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ రావు గెలుపుకు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి,, ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

## నూతన వస్త్ర పుష్పాలంకరణలో పాల్గొన్న ఉషా దయాకర్ రావు

పాలకుర్తి, నవంబర్ 22, మనం న్యూస్ : మండలంలోని బమ్మెర గ్రామంలో దేవసాని నరేష్ - విజయల కుమార్తె నేత్రల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, శాఖ మంత్రి సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు బుధవారం పాల్గొని ఆశీర్వదించారు. వారితో మండల వైస్ ఎంపీపీ దార శారద శంకరయ్య, వెంకన్న తదితరులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## సామాన్య మానవుని నడ్డి విరిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- యూపీఏ దిగిపోయే సమయంలో గ్యాస్ 414, డీజిల్ 55, పెట్రోల్ 71 రూపాయలు
- కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది పూర్వ వైభవం తెస్తుంది
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి





హనుమకొండ, నవంబర్ 22, మనం న్యూస్ : ప్రజాదీవన యాత్ర లో భాగంగా బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి హన్మకొండ 30 వ డివిజన్ లో వడ్డెర కాలని పోచమ్మ గుడి నుండి ప్రారంభించి శ్రీనివాస కాలని హనుమాన్ టెంపుల్, శ్రీనివాస కాలని చర్చి, హయగ్రీవ చారి వాటర్ ట్యాంక్, అంబేద్కర్ నగర్ జనత హాస్పిటల్ వరకు పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటైజేషన్ చేస్తూ అదాని అంబానీలకు కట్టబడుతున్నది ఈ బిజెపి, గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్టులు చారిత్రిక కట్టడాలు, ప్రభుత్వ రంగ సంస్థలను, విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేస్తే ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమ్మే స్తున్నాయి, ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారు. యూపీఏ 2 ప్రభుత్వంలో నిత్యవసర వస్తువులు పేద ప్రజలకు అందుబాటులో ఉండే ప్రయత్నం చేశారు. యూపీఏ దిగిపోయే సమయంలో గ్యాస్ 414, డీజిల్ 55, పెట్రోల్ 71 రూపాయలకు అందుబాటులో ఉంది. చరిత్రలోనే ఎప్పుడు లేని విధంగా ప్రతి రోజు పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య మానవుని నడ్డి విరిచిన ఘనత బిజెపి పార్టీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకీ వచ్చాక కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు నిర్వీర్యం చేసింది, అమలుకు నోచుకోని హామీలతో ప్రజలను మభ్య పెట్టింది బిఆర్ఎస్ పార్టీ, తెలంగాణా వస్తే ప్రజల బతుకులు మారుతాయని, బాధలు పోతాయని నమ్మిన ప్రజలకు కేసిఆర్ చెంది ఏమి లేదు. పోరాడి సాధించుకున్న తెలంగాణాలో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదు నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మ హత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద రాష్ట్రాన్ని ధనిక రాష్ట్రంగా చేసిందని గొప్పలు చెప్పుకున్న ఈ ప్రభుత్వం మరి ధనిక రాష్ట్రంగా ఉన్న ఈ తెలంగాణలో డెవలప్ మెంట్ నేడు ఏసిడి చార్జీల పేరిట వసూలు చేస్తూ ప్రజలపై భారమెందుకు మోపారు ? తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇంత వరకు డిఎస్‌సి లేదు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవు, ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్, ఐటి మంత్రి కేటీఆర్ లు వరంగల్ పర్యటన సందర్భాలలో అనేక ఉచిత హామీలిచ్చరు వాటికే మొక్షంలేదు నగరంలో అనేక చోట్ల వేసిన శిలాఫలకాలై ఇప్పటికీ అసంపూర్తిగా దర్శనం ఇస్తున్నాయి. కేంద్రం నుండి సంవత్సరం నికి 300 కోట్లు నిధులు వస్తాయి, అదనంగా రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు కేటాయించి వరంగల్ నగరాన్ని బ్రహ్మాండంగా అభివద్ధి చేస్తామన్నా కేసీఆర్ మాటలు నీటి మూటలుగానే ఉన్నాయి. 3 ప్రాజెక్టుల క్రింద సెలెక్ట్ అయిన వరంగల్ నగరం ఇంకా ఎందుకు అభివద్ధి చెందలేదు. నిధులు ఉన్న కూడా నిధులను వినియోగించుకొని దద్దమ్మలు ఈ టిఆర్ఎస్ నాయకులు, కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్. అక్కడ మోడీ ఇక్కడ కేడి.. ఇద్దరు ప్రజలను మోసం చేస్తున్నారు.. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల హామీలను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలంటే మనం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలుపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమలో డివిజన్ అధ్యక్షుడు వల్లపు రమేష్ టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి శోభా రాణి, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు ఏ నాగరాజు, రావుల సదానందం, బొంత సారంగం, ప్రొఫెసర్ పాపిరెడ్డి, సేవాదళ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘన్‌పూర్‌లో గెలుపు నాదే ప్రభుత్వం కాంగ్రెస్‌దే

- ఆరు గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర



రఘునాథపల్లి, నవంబర్ 22, మనం న్యూస్ : రఘునాథ్‌పల్లి మండల పరిధిలోని లక్ష్మితండాలో రచ్చబండ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాలొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ మాకు సరైన రోడ్డు మార్గాలు గాని, త్రాగునీరు కానీ, ఇండ్లు గాని ఇలాంటి లేవు, గ్రామ పంచాయతీ మారడం వల్ల మా బతుకులు మారలేదని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ కెసిఆర్ కొత్తగా జిల్లాలు, కొత్త మండలాలు, కొత్త గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి కనీసం ఆ గ్రామాల్లో కావలసిన మౌలిక సదుపాయాలను కూడా కలిగించలేనటువంటి దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది ప్రతి గ్రామానికి కావలసినటువంటి విద్యా వైద్యం, రవాణా సౌకర్యాలు లాంటివి కలిపించలేనటువంటి దుర్మార్గమైన పాలన ఈ కేసీఆర్ పాలన, 10 సంవత్సరాలు మాయమాటలు చెప్పుకుంటూ వచ్చిన డబుల్ బెడ్రూం కట్టిస్తా మొదట మేమే కట్టిస్తామని చెప్పి ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత కేటీఆర్ ఐదు లక్షలు ఇస్తామని చెప్పి మరుసటి సంవత్సరం ఆర్థిక మంత్రి హరీష్ రావు కేవలం 3 లక్షల ఇస్తానని మాయమాటలు చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెట్టుకుంటూ సంవత్సరాలు గడిపారే తప్ప ఒక్క ఇల్లైనా కూడా కట్టలేనటువంటి పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని, డబుల్ బెడ్ ఇండ్లు వచ్చిన వాళ్ళందరూ టీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి డబుల్ బెడ్రూంలు రానటువంటి వాళ్ళు కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలి దళిత బంధు వచ్చిన వాళ్ళందరూ టిఆర్ఎస్ పార్టీకి ఓటేయండి దళిత బంధు రానటువంటి వారందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంద సంఘాల అధ్యక్షులు, యువజన నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావుల సదానందం

కాజీపేట, నవంబర్ 22, మనం న్యూస్ : కాజీపేట కు చెందిన మాజీ కార్పొరేటర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల సదానందం, అతని అనుచరులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో చేరారు. కాజీపేటలో వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ శోభ రాణి సాదరంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి దేవరుప్పుల మండలం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



పాలకుర్తి, నవంబర్ 22, మనం న్యూస్ : జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, పాలకుర్తి అభ్యర్థి యశస్విని రెడ్డి సమక్షంలో దేవరుప్పుల మండలం, దేవరుప్పుల గ్రామం పులిగిల్ల వెంకన్న ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సీనయర్ నాయకులు యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు తోటకూరి పాండుకష్ణ, పులిగిల్ల ఎల్లయ్య, ఆర్ఎంపి రాసాల ఐలయ్య, రాసాల మల్లయ్య, ఆదర్శ రైతు జక్కుల సోమయ్య, తోటకూరి రవీందర్, వేల్పుల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు తోటకూరి రమేష్. నీలారపు చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తుంది కాంగ్రెస్

- ఆరు గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర



రఘునాథపల్లి, నవంబర్ 22, మనం న్యూస్ : రఘునాథపల్లి మండల పరిధిలోని ఫతేశపుర్ గ్రామంలొ రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, మహిళలు మాట్లాడుతూ నాయకులు ఇప్పటివరకు ఏమి పట్టించుకోలేదని మాకు ఇండ్లు కట్టీయలేదని, రైతు రుణమాఫీ ఇంకా కాలేదని 30 గుంటలు, ఎకరం, రెండెకరాలు ఉన్న రైతుల పరిస్థితి మరి అధ్వానంగా ఉంది అని గ్రామానికి రోడ్లు నిర్మించాలని, పక్కా ఇండ్లు కట్టీయాలని విద్యార్థుల కోసం గ్రంథాలయం, బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగినది. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసింది కానీ నేటి కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలు గడిచినా ఒక్క రైతుకు పూర్తిగా రుణమాఫీ చేసిన దాఖలా లేదు, కొత్తగా రుణాలు లేవు, పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిస్థాయిలో చెల్లించి వారి జీవితాలకు ఒక అర్థం చూపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది, 108 అంబులెన్స్ సర్వీసులు ప్రారంభించింది కూడా ఆనాడు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మీకు తప్పకుండా సాగునీరు ఈ గ్రామానికి అందేలా చూస్తానని ఈ గ్రామానికి మెయిన్ రోడ్డు తప్పకుండా వేస్తానని అని అన్ని హామీలు నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా నాయకురాలు యువజన నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొన్న భవానీ రెడ్డి



ఆత్మకూరు, నవంబర్ 22, మనం న్యూస్ : ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు మండలం ఖాప్రాయిపపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యతో కలిసి ప్రచార కార్యక్రమంలో ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవానీ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

## దయాకర్ రావు గెలుపునకు ప్రచార జోష్ పెంచిన బిఆర్ఎస్ నాయకులు



పాలకుర్తి, నవంబర్ 22, మనం న్యూస్ : నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయన్న గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ నాయకులు ఉషమ్మతో ప్రచార జోష్ పెంచారు. మండల కేంద్రంలో బుధవారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావుతో మండల నాయకులు గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు గ్రామంలో వాడ వాడకు తిరుగుతూ బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తుకు ఓటు వేయాలని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో చేసిన అభివద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో జోష్ పెంచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, వార్డు సభ్యులు హనుమంతరావు, యుగేందర్, రమేష్, మధు, మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# చిప్పకూడు తిన్నా కూడా సిగ్గు రాలేదు

- ఏ పని చేయని రేవంత్ రెడ్డిని ఓడించండి
- నీతినియమం లేనివ్యక్తి సిఎం ఎలా అవుతాడు?
- తెలంగాణ ఉద్యమం లో ఆంధ్రోళ్ళ సంచలో ఉన్నాడు
- కాంగ్రెస్ గెలిస్తే దలారీల పెత్తనం
- ప్రజలమధ్యలో ఉండే నరేందర్ రెడ్డి ని గెలిపించండి
- ప్రజా ఆశీర్వాద సభలో గులాబీ దళపతి కేసీఆర్



కోడంగల్, నవంబర్ 22, (మనం న్యూస్): కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గి పట్టణ కేంద్రంలో బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభకు హాజరైన గులాబీ దళపతి, బిఆర్ ఎస్ పార్టీ అధిపతి కేసీఆర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ,పని చేసేవాళ్ళకు, అందుబాటులో ఉండేవారికి పట్టం కడితే అభివృద్ధి జరుగుతదని అన్నారు. ఎన్నికల పోటీలో ప్రతి అభ్యర్థి వెనకాల ఓ పార్టీ ఉందనీ, ఆ పార్టీల చరిత్ర, పార్టీ యొక్క దృక్పథం తెలుసుకొని ఓటు వేయాలన్నారు. కోడంగల్ బిఆర్ ఎస్ అభ్యర్థి పట్నంనరేందర్ రెడ్డి వెనకాల బిఆర్ ఎస్ పార్టీ ఉందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పుట్టిన పార్టీ అన్నారు. 15 సంవత్సరాలు హోరాహోరీగా పోరాడి తెలంగాణ ను సాధించుకున్నామన్నారు.ఉన్న తెలంగాణ ను ఊడగొట్టిందే కాంగ్రెస్సని,50 ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో ఆకలి, చావులు, వలసలు, లతో, సాగునీరు, తాగునీరు తో ప్రజలు అరిగోస పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న పదేళ్ళ పాలనలో పేదల సంక్షేమం కోసం వృద్ధాప్య పింఛను పెంపు, కళ్యాణ లక్ష్మి, శాదీ ముబారక్, ఇంటింటి తాగునీరు, ఇరవై నాలుగు గంటల ఉచిత విద్యుత్ వంటివి అందించి ప్రజలకు అండగా నిలిచామన్నారు. ఏర్పడిన తెలంగాణలో వలసలు ఆగిపోయాయని, రైతు ఆత్మహత్యలు ఆగిపోయాయని, అన్నారు. రైతులకు పంట పెట్టుబడి సాయం కోసం రైతు బంధు పథకం తీసుకువచ్చిందే బిఆర్ ఎస్ పార్టీ అనీ, రైతు బంధు పథకం దేశంలో ఏరాష్ట్రంలో కూడా లేదని, కేవలం తెలంగాణలో మాత్రమే రైతు బంధు పథకం అమలు చేసి, రైతు బంధు, రైతు భీమా, వడ్లకు మద్దతు ధర ఇచ్చి ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు పక్షాన నిలబడిన ఏకైక ప్రభుత్వం బిఆర్ ఎస్ ప్రభుత్వం అన్నారు.పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే మళ్ళీ మూడు గంటల కరెంటు వస్తుందనీ, ధరణి యాప్ ని తొలగించి, భూమాత యాప్ తెస్తామంటున్నారనీ, భూమాత కాదు భూమేత నాయకులు కాంగ్రెస్ నాయకులనీ ఎద్దేవాచేశారు. దేశంలో ఏరైతు దగ్గర కూడా10 హెచ్ పి బోరుమోటారు వాడరనీ,రేవంత్ రెడ్డి 10 హెచ్ పి మోటార్ వాడాలంటున్నాడనీ,19 హెచ్ పి మోటార్ కొనడానికి 50-60 వేల కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని, ఇంత ఖర్చు రేవంత్ రెడ్డి భరించి రైతులకు 10 హెచ్ పి మోటార్ అందిస్తాడని ఘాటు వాఖ్యలు చేశారు. కాంగ్రెస్ గెలిస్తే మళ్ళీ దలారీల, పైరవీల పాలన వస్తుందని, రైతులపై వీఆర్వో ల పెత్తనం కొనసాగుతదని, పొరపాటున కూడా కాంగ్రెస్ కు ఓటు వేయరాదని గుర్తు చేశారు. ఇక్కడ గతంలో తొమ్మిదేళ్ళు పాలించిన రేవంత్ రెడ్డి ఏనాడూ ప్రజలకు అందుబాటులో ఉండలేదనీ, ఆల్తూ-ఫాల్తూ మాట్లాడుతూ నోటికి వచ్చినట్లు మాట్లాడడం తప్ప చేసేది లేదని విమర్శించారు.50లక్షల నగదు రూపాయలతో పట్టబడ్డ రేవంత్ రెడ్డి జైల్లో చిప్పకూడు తిన్న కూడా సిగ్గు రాలేదని అన్నారు.. పట్నంనరేందర్ రెడ్డి ఐదేళ్ళ కాలంలో,కరోణ కష్టకాలంలో సైతం ప్రజలకు అందుబాటులో ఉన్నారనీ, కోట్లాది రూపాయల నిధులతో కోడంగల్ ను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.. ప్రజలకు అందుబాటులో ఉండే నరేందర్ రెడ్డి కావాలో? ఆల్తూ-ఫాల్తూ మాటలు మాట్లాడే రేవంత్ రెడ్డి కావాలో?ఆలోచించి ఓటు వేయాలని,కారు గుర్తు కు ఓటు వేసి నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ సారి నరేందర్ రెడ్డి ని గెలిపిస్తే మంత్రి అవుతాడని, కోడంగల్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాడని భరోసా ఇచ్చారు..తనపై గజ్వేల్ లో పోటీ చేస్తున్న రేవంత్ రెడ్డిని అక్కడి ప్రజలు అంగి ఊడగొడుతున్నారనీ, కోడంగల్ ప్రజలు లాగు ఊడగొట్టాలనీ హితువు పలికారు...అనంతరం వైఎస్సార్ టిపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ తమ్మలి బాల్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జీ పుర బాలకిషోర్ యాదవ్, టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు స్వరూప లన బిఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు... ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కేశవరరావు, మధుసూదనాచారి, మంత్రి పట్నంమహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి, కోస్గి మున్సిపల్ ఛైర్మన్ మేకల శిరీష,బాల్ సింగ్, కోట్ల యాదగిరి, కోట్ల మైపాల్, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ చేరిన కాంగ్రెస్ నాయకులు

- ఆహ్వానించిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



వికారాబాద్, నవంబర్ 22, (మనం ప్రతినిధి): యాలాల మండలంకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం బీఆర్ఎస్ యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూర్పు నర్సింహారెడ్డి, ఎస్ఐఐసీ కుర్వ కిష్టప్పలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ అధ్యక్షులు విఠల్ నాయక్, నాయకులు అక్బర్ బాబ,మున్సిపల్ కౌన్సిలర్ మంకాల రాఘవేందర్, నాయకులు కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు విలువ లేదు

- తాండూరులో బయటి వ్యక్తులకు స్థానం లేదు
- ఎన్నికల్లో రోహిత్ రెడ్డికి భారీ మెజారిటీ ఖాయం
- నమ్మి మోసపోవద్దు



వికారాబాద్, నవంబర్ 22, (మనం ప్రతినిధి): ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మాజీ స్టేట్ జనరల్ సెక్రెటరీ హేమంత్ కుమార్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఅర్ఎస్‌లో చేరిక.. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి ఇన్ని సంవత్సరాలు ఎనలేని సేవ చేసినప్పటికీ సరి అయిన ప్రాధాన్యం లేకపోవడం చేత బిఆర్ఎస్ లో చేరామన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్లకు ప్రాధాన్యం ఇవ్వకుండా అవమానపరచడంలో ముందుంటుందన్నారు. తాండూరులో కష్టపడి పని చేసిన వారికి కాంగ్రెస్ పార్టీ లో స్థానం లేదని స్థానం లేదని అలాంటి పార్టీలో ఉండడం ఇష్టం లేక నేడు బీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. అనునిత్యం తాండూరు అభివృద్ధికి పరితపించే వారి వెంట ఉండాలనే సదుద్దేశంతో నేడు గులాబీ కండువా కప్పుకోవడం జరిగిందన్నారు.

## నీలిమ ఆస్పత్రిలో జనగామ ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తా

- నా స్వంత పైసలతో వ్యాయామ సామాగ్రి ఇప్పిస్తా
- ఆరోగ్య సమస్యలు వస్తే నీలిమ ఆస్పత్రిలో ఉచిత వైద్యం చేపిస్తాం
- బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి



జనగామ, నవంబర్ 22, మనం ప్రతినిధి : చదువుతోపాటు శారీరకంగా దఢంగా ఉండేందుకు యువకుల కోసం సొంత పైసలతో వ్యాయామ సామాగ్రి వితరణ చేస్తానని, జనగామ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న హైదరాబాదులోని సినిమా ఆసుపత్రిలో ఉచిత వైద్యం చేపిస్తామని జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ జిల్లా తరిగొప్పుల చేర్యాల మండలాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ఇంతకుముందు రూ. 200 ఉన్న పింఛన్ రూ. 2 వేలకు చేసిన ఘనత కేసీఆర్ దేనిని, దీంతో అమ్మలక్కల దగ్గర ఇప్పుడిప్పుడు కొన్ని డబ్బులు ఉంటున్నయని, అలాంటి పింఛన్ ను కేసీఆర్ రూ.5 వేలు పెంచబోతున్నారని అన్నారు. - సౌభాగ్యలక్ష్మి పథకం కింద 18 ఏళ్లు నిండిన వారందరికీ రూ 3 వేల పింఛన్ ఇవ్వబోతున్నారని, వచ్చే నెల నుంచి రూ. 400 కే గ్యాస్ బండ వస్తుందని, ఇలా పింఛన్, గ్యాస్, సన్నబియ్యం అన్నీ సీఎం కేసీఆర్ ఇస్తున్నారని అన్నారు. ఇయ్యాల ఇక్కడున్న దళితులు, అన్నదాతలు, పేద ఆర్థికాభివద్ధి కోసం సీఎం కేసీఆర్ కషి చేస్తున్నారనీ పేర్కొన్నారు. మనం పథకాలు ప్రవేశపెట్టి పక్కాగా అమలు చేస్తుంటే ఈ పథకాలను కాపీ కొట్టి కాంగ్రెస్ వాళ్ల పథకాలను కేసీఆర్ అగ్రాస్ పెడుతున్నడు అంటున్నరని ఆరోపణ లు చేయడం సిగ్గ చేటన్నారు. రేషన్ కార్డు పట్టుకుని నీలిమా హాస్పిటల్ కు వెళ్తే పైసా ఖర్చు లేకుండా అక్కడ వైద్యం ఉచితంగా అందిస్తా, అవసరమైతే ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయిస్తానని ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సంపన్న వర్గాల పార్టీలు

సూర్యాపేట, నవంబర్ 22, (మనం ప్రతినిధి): దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తు ప్రజలను దోచుకుంటున్నారని, బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు యూపి మాజీ ముఖ్యమంత్రి మాయావతి విమర్శించారు. బుధవారం ఆ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో నిర్వహించిన బహుజన రాజ్యాధికార సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి బహుజనుల రాజ్యాధికారం కోసం ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్ నేతృత్వంలో ముందుకు పోతున్నామన్నారు. బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం కోసమే పుట్టిన పార్టీ బిఎస్పీ అని తెలిపారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్, సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ ఆశయాలతో ముందుకెళుతున్నామని అన్నారు. స్వాతంత్ర్యం ఏర్పడిన నాటి నుండి ఏ రాష్ట్రంలోనైన అగ్రకులాల అధిపత్యం కొనసాగుతుందని, ముఖ్యంగా రాజకీయంగా బలహీనవర్గాలను అణగదొక్కడంలో కాంగ్రెస్, బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రయత్నిస్తున్నాయని ప్రశ్నిస్తే బహుజనులపై భౌతిక దాడులకు సైతం దిగుతున్నారని, దీనికి నిదర్శనమే మొన్న జరిగిన వట్టె జానయ్యపై దాడిఘటన అద్దంపడుతుందని అన్నారు. దీంతో ఒక బిసి నాయకుడు ఎదుగుదలను చూసి ఓర్వలేని అగ్రకుల పాలకులు భౌతిక దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీటన్నింటిని అధిగమించాలంటే బహుజనులు స్వయంపాలన చేయాలని, రాజకీయంగా ఎదుగుతేనే బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని గుర్తు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్ తన ఐపిఎస్ ఉద్యోగానికి రాజీనామ చేసి బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం నడుంబిగించారని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిఎస్పి అధికారం దిశగా అడుగులు పడుతున్నాయని, ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్ రాష్ట్రంలో ఎంతో మంది బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు చెందిన నాయకులను చైతన్యవంతులను చేసి పోటీలోకి దింపారని అన్నారు. సూర్యాపేట, నకిరేకల్ నియోజవకర్గాలలో బహుజన సమాజ్ పార్టీ నుండి ఎమెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వట్టె జానయ్యాయాదవ్, ప్రియదర్శినలను భారీ మేజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బద్ధం ఆశోక్‌రెడ్డి, గండూరి కృపాకర్, వట్టె రేణుక, అన్నెపర్తి రాజేష్, చాంద్‌పాషా, మీర్ అక్బర్, తదితరులు పాల్గోన్నారు.



**బిఎస్పీ మద్దతుగా టిడిపి**

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో పోటీ చేస్తున్న బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్‌కు బుధవారం తెలుగుదేశం పార్టీ మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నాతాల రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి తమ మద్దతను తెలియజేశారు.

## బీజేపి అంటేనే జూటా పార్టీ

- మంత్రి హరీష్‌రావు




మిరుదొడ్డి, నవంబర్ 22, (మనం న్యూస్): జూటా పార్టీ ఏదైనా ఉందంటే అది బీజేపి పార్టీయే అని, దుబ్బాక నియోజకవర్గంలో అబద్ధాల కోరంటే రఘునందన్‌రావే అని మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బుధవారం బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు అక్బర్‌పేట భూంపల్లి, నార్సింగి మండల కేంద్రంలో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీజేపికి రెండుమూడు సీట్లు కూడా రావని, తెలంగాణను కష్టాలపాలు చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరన్నారు. గత ఎన్నికల్లో బీజేపికి రాష్ట్రంలో ఒక్క సీటు మాత్రమే వచ్చిందని, ఒక్క సీటుతో ఒరగబెట్టేది ఏమీ లేదన్నారు. అన్ని సర్వేలు కేసీఆర్ వైపే ఉన్నాయని, మరోసారి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల్లో రఘునందన్‌రావు ఇచ్చిన వాగ్దానాలు వధువుకు పుస్తెమట్టెలు, పట్టుచీర, బీడి కార్మికులకు పెన్షన్, నిరుద్యోగ భృతి, రైతులకు రెండు ఎడ్లు, ఒక బండి, చేగుంట, మిరుదొడ్డి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, పరిశ్రమల ఏర్పాటు వంటి హామీలు ఏమయ్యాయో అడగాల్సిన అవసరం ప్రజలకు ఎంతైనా ఉందన్నారు. కేంద్రం నుండి తీసుకువచ్చి దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్న దుబ్బాక అభ్యర్థి రఘునందన్‌రావుకు నిధులెందుకు తీసుకురాలేదో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపి నిధులు తెస్తే కొట్టడానికి కొబ్బరికాయలు, కట్ చేయడానికి కత్తెరలు పట్టుకొని తిరిగిన వ్యక్తి రఘునందన్‌రావు అని ఆరోపించారు. ఉప ఎన్నికలో ఇచ్చిన హామీలు మర్చిపోయి నేడు రఘునందన్‌రావు రైతుల భూములు పోతాయని కొత్త పుకార్లకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఒక గుంట భూమిగానీ, ఊరుకానీ పోదని, రఘునందన్‌రావు చెప్పే జూటా మాటలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసైన్డ్ భూములకు పట్టాలందిస్తామన్నారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణలో మీటర్లు పెట్టనందుకు రూ.25 వేల కోట్లు రాష్ట్రానికి ఇవ్వలేదని స్వయంగా చెప్పడం జరిగిందన్నారు. బీజేపిని గెలిపిస్తే బోర్ల వద్ద మీటర్లు పెడుతారని, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కరెంటు కష్టాలే అని, రెండు దొంగ పార్టీలే అని మండిపడ్డారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్‌మీటర్లు పెట్టడానికి ఒప్పుకోలేదన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి రైతుల భూముల సాగు కోసం కూడవెల్లిని జీవనదిగా మార్చి రైతులకు నీళ్లందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలు మళ్లీ పడొద్దంటే సద్ది తిన్న రేవును తలవాలనే ఉద్దేశంతో కారు గుర్తుకు ఓటేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రైతు బంధు, రైతుబీమా,24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, పింఛన్‌లు అందించడం జరుగుతుందన్నారు. శివుడి నెత్తిమీద గంగమ్మ ఉన్నట్లు మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మించుకోవడం జరిగిందన్నారు. రైతులకున్న భూమిలో ఒక్క ఎకరం ఎండిపోకుండా బంగారంలా పంటలు పండుతున్నాయంటే సీఎం తీసుకున్న నిర్ణయాలే అన్నారు. దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పడిన అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో సమీకృత కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. బీడి కార్మికుల జీవనోపాధి కోల్పోయేలా బీజేపి 5 శాతం జీఎస్టీ, కాంగ్రెస్ పార్టీ బీడి కట్టపై పుర్రె గుర్తు వేయడం జరిగిందన్నారు. కానీ కార్మికుల పక్షాన రాష్ట్రం బీడి కార్మికులకు పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. ఇక్కడ రూపాయి పని చేయని రఘునందన్‌రావు ఢిల్లీ నుండి నిధులు తీసుకురాక రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు తానే తెచ్చానని చప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్, బీజేపి పార్టీలు మేనిఫెస్టోతోపాటు రామక్క పాటను కూడా నకలు కొట్టడం జరిగిందన్నారు. నూకలు బుక్కుమన్న బీజేపికి ఓటుతో నూకలు లేకుండా చేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అంటూ అనేవారని, నేడు పోదాం పద బిడ్డో సర్కారు దవాఖానాకు అని అన్నారు. వచ్చే నెలలో రైతురుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, జీడిపల్లి రవి, ఆత్మ కమిటీ ఛైర్మన్ బాస్కరాచారి, ఎంపిపి సాయిలు, జెడ్పిటిసి లక్ష్మి లింగం, మాజీ ఎంపిపి పంజాల కవిత శ్రీనివాస్ గౌడ్, దుబ్బాక పిఎసిఎస్ ఛైర్మన్ కైలాస్, సర్పంచ్ రాములు, స్వరూప బుచ్చయ్య, ఎంపిటిసిలు లక్ష్మి మల్లయ్యతోపాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి చావుల రాజ్యం

కోదాడ, నవంబర్ 22, (మనం న్యూస్): తెలంగాణలో కంరెట్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో కోదాడ ఎమ్మెల్యే బొల్ల మల్లయ్యాయాదవ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడలో బీఆర్ఎస్ ఓటే వేస్తే గవర్నమెంట్ పాలిటెక్నికల్, నర్సింగ్ కళాశాల ఐటెక్ బస్టాండ్ హైటెక్ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బంధు, కేసీఆర్ కిట్టు పెన్షన్లు, షాదిముబారక్, కళ్యాణలక్ష్మి వంటి స్కీములను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. రూ.1200 ల గ్యాస్ సిలిండర్‌ని రూ.400కే ప్రజలకు అందిస్తామన్నారు. రైతు బంధు పదివేల నుండి రూ. 16వేలకు పెంచినామన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి జనవరి మాసంలో కొత్త రేషన్ కార్డులను అమలు చేస్తామన్నారు. రేషన్ దుకాణాలలో ప్రతి ఒక్కరికి సన్నబియ్యాన్ని అందిస్తామన్నారు. రాష్ట్ర ఏర్పడంగానే కోదాడ నియెజకవర్గం అభివృద్ధికి రూ.100కోట్లు కేటాయిస్తామన్నారు. రాష్ట్రం ఏర్పడాగానే శశిధర్‌రెడ్డికి రాష్ట్రస్థాయిలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఎన్టీఆర్ చెయ్యలేని పనిని ఆయన శిష్యుడుగా కేసీఆర్ చేస్తున్నారన్నారు. కోదాడ పట్టణ రహదారిలో సెంట్రల్ లైటింగ్ మొక్కలతో పట్టణం కళకళాడు తుందన్నారు. కోదాడలో బీఆర్ఎస్ ఓటే వేస్తే గవర్నమెంట్ పాలిటెక్నికల్, నర్సింగ్ కళాశాల ఐటెక్ బస్టాండ్ హైటెక్ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి చావుల రాజ్యం అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, మార్కెట్ ఛైర్మన్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వెస్ట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం

- డాక్టర్ పెరుమాండ్ల రామకష్ణ



హనుమకొండ, నవంబర్ 22, (మనం న్యూస్): వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డితో 30 డివిజన్, 58 డివిజన్‌లలో ప్రచారం అనంతరం రామకష్ణ మాట్లాడుతూ నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గంను అభివద్ధి చేస్తాడన్నారు. నాయిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక అన్ని గారంటీ లను నాయిని ప్రతి కుటుంబానికి అందేలా చూస్తారన్నారు. గడిచిన పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ముఖ్యమంత్రి కెసిఆర్ చరిత్రలో మిగిలి పోతారు అన్నారు. ప్రతి పథకం రేషన్ కార్డు తో ముడిపడి ఉంటుందన్నారు. కాంగ్రెస్ పది రకాల సరుకులు ఇస్తే కెసిఆర్ ఒక బియ్యం మాత్రమే ఇస్తున్నారన్నారు. పేద వల్ల వచ్చిన టాక్స్ సొమ్ముతో కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లు సంపాదించినరు న్నారు. నాయిని రాజేందర్ రెడ్డి పేదల కోసం, జిల్లా ప్రగతి కోసం నిత్యం కష్టపడే నాయకుడు అన్నారు. నాయిని ని భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతులను అణిచివేస్తున్న కేసీఆర్

- డబ్బు మద్యం ప్రజాస్వామ్యాన్ని కొనలేవు
- కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి



తొర్రూర్, నవంబర్ 22, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న బి.ఆర్.ఎస్ పార్టీని ఇంటికి సాగనంపాలని టీజేసి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. బుధవారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి-తెలంగాణ సమాఖ్య- జాగో తెలంగాణ భారత్ బచావో' సంఘాల ఆద్వర్యంలో !పదేళ్ళ తెలంగాణ-ప్రజల ఆకాంక్షలు-కర్తవ్యాలు' బుధవారం రామ ఉపేంద్ర గార్డెన్ తెలంగాణ ఓటర్ సదస్సులో పీపుల్స్ జాయింట్ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా టి జే సిఅధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల కేసీఆర్ పాలనను సాగనంపాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు సబండ జాతికి తెలంగాణ సంపద అందకుండా ఒక కేసీఆర్ కుటుంబమే అనుభవిస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు ప్రజలకు ఇది ఇస్తా, అది ఇస్తా అని మాయమాటలు చెబుతూ కాలం గడుపుకుంటూ వచ్చాడు. గాని స్కాములతో సంపాదించిన డబ్బుతో మధ్యం, డబ్బు లతో ప్రజలకిచ్చి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కాలని చూస్తున్నాడు కానీ ప్రజలు చైతన్యవంతులని ఆయనకు తెలవదు అన్నారు. ఈసారి బిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ వస్తే మా యువతకు ఉద్యోగాలు వస్తాయని ఆశించారు తప్ప, కెసిఆర్ కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఎందరో అమరవీరులు వారి ప్రాణాలను త్యాగం చేశారని, అత్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ఇలాంటి దోపిడీ, దగా, అణిచివేత ఉన్న రాష్ట్రం కోసం పోరాడలేదన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, బంధకి పుట్టిన గడ్డాన్ని ,ఈ గడ్డపై పోరాటం చేసి దొరల గడీలనే తరిమికొట్టిన చరిత్ర ఉందని అన్నారు. ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు దోచుకున్నాడని, ఆ దోసుకున్న డబ్బుతో ప్రజలను కొనాలని చూస్తున్నాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, సర్వనాశనం చేశారని అన్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవము నడుస్తుందని అన్నారు. ప్రజలందరూ తన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఆ ఓటు ప్రజాస్వామ్యంలో గొప్పదని, ఆ ఓటు ద్వారా రాష్ట్ర భవిష్యత్తు దాగి ఉందన్నారు. ఆ ఓటు కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేధావులు విద్యావేత్తలు, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీపుల్స్ జేఏసీ కన్వీనర్ప్రొఫెసర్ హరగోపాల్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి,తెలంగాణ సామక్య సోదర బేగం జాగో తెలంగాణ చైర్మన్పి. నిరూప్, భారత్ బచావోడాక్టర్ గోపినాథ్, సీనియర్ జర్నలిస్ట్పాశం యాదగిరి, తెలంగాణ అడ్వకేట్ జాక్ : కొండారెడ్డి, తెలంగాణ పరిరక్షణ సమితి : గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తెలంగాణ ముస్లీం ఫోరం, సినిమా డైరెక్టర్ - నిర్మాత సైయద్ రాఫీ,, తెలంగాణ వీదివ్యాపారుల సంఘం: సతీష్ గౌడ్, తెలంగాణ ప్రవేట్ డ్రైవర్స్ యూనియన్ : అడెల్లి సన్ని, ఫోరం అగనిస్ట్ కరప్షన్ టెర్రిజం బికె రెడ్డ్బి. నిర్మాణ్ ఫౌండేషన్ ఎలే వెంకట నారాయణ. తెలంగాణ కంజుమర్ ఫోరం అంబు రాథోడ్. తెలంగాణ ఉ్యమకారుల జేఏసీ రామగిరి ప్రకాష్, తెలంగాణ ఇంజనీర్స్ ఫోరం దొంతుల లక్ష్మినారాయణ. తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక బి. వేణుగోపాల్ రెడ్డి. తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక బత్తుల సోమయ్య ,ఎకనామికలీ బ్యాక్ వర్డ్ క్లాసెస్ వి. రవీందర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు సంక్షేమ సంఘం మహమ్మద్ గౌస్, తెలంగాణ మట్టిమనుషుల వేదిక వి. పాండురంగా రావు, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆనాంచిని వెంకటేశ్వర్ రావు కోతుల బెడద బాధితుల సంఘం రవి నేత, తెలంగాణ కళాకారుల సంరక్షణ సమితి విష్ణు కిషోర్, పిడిఎఫ్ వట్టె రాజి రెడ్డి, తెలంగాణ సామాజిక కార్యకర్తల వేదిక ఏడిగి వెంకటేశ్ విద్యావేత్తలు, తెలంగాణ ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

## రేగా గెలుపే లక్ష్యంగా ఎంపిపి ఇంటింటి ప్రచారం



కరకగూడెం, నవంబర్ 22, (మనం న్యూస్): కరకగూడెం మండలంలోని గొల్లగూడెం, తుమ్మలగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సంపేట కాలనీ, వెంకట్రాంపురం, బర్లగూడెం, రఘునాధపాలెం, తుమ్మలగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ రేగా కాళిక ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటువేసి అధిక మెజారిటీతో గెలిపించాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి సంక్షేమ పథకాలను రైతుబంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ, 24 గంటల కరెంటు, గృహలక్ష్మి, షాదిముబారక్, ఆసరా పెన్షన్లు, కుల వృత్తులకు ఆర్థిక సాయం, చేపల పంపిణీ సిసి రోడ్లు,బ్రిడ్జిలు, దళిత బంధు, రూపాయికిలో బియ్యం,బతుకమ్మ చీరలు, పెన్షన్లు,ఇలాంటి మరెన్నో పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుల. రావుల సోమయ్య. గుడ్ల రంజిత్, కరకగూడెం బూత్ ఇంచార్జి. చిట్టి సతీష్ కుమార్. ఎస్సీ సెల్ అధ్యక్షులు. నిట్ట.ఏడుకొండలు సీనియర్ నాయకులు రావుల కనకయ్య, సీనియర్ నాయకులు రేగా సత్యనారాయణ సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టిమల్ల,ప్రవీణ్ సోషల్ మీడియా వారియర్ గిద్దె సాయి కిరణ్, స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి చేరిన కన్నాయిగుడెం సర్పంచ్

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి



కరకగూడెం, నవంబర్ 22, (మనం న్యూస్): కరకగూడెం మండలం కన్నాయిగూడెం గ్రామపంచాయితీ సర్పంచ్, కోవిడ్-19 నేషనల్ అవార్డు గ్రహీత భూక్య భాగ్యలక్ష్మి-అర్జున్ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో,టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి సమక్షిత స్థానం కల్పిస్తామని పార్టీ అభివృద్ధి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సైనికుల పని చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల నాయకులు భూక్య రాందాస్, తదితరులు పాల్గొన్నారు..


## లోక్యా తండాకి చెందిన 40 కుటుంబాలు

- బిఆర్ఎస్ పార్టీలో చేరిక



కూసుమంచి, నవంబర్ 22, (మనం న్యూస్) : కూసుమంచి మండలం లోక్యా తండా గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 40 కుటుంబాలు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో ,బి ఆర్ ఎస్ పార్టీలో చేరినారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ, పార్టీలో జాయిన్ అయినా ప్రతివారికి ఎలక్షన్లు అయిన తర్వాత , సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జరుపుల బాలాజీ నాయక్ ,సర్పంచి గ్రామ పెద్దలు ,పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



మధిర, నవంబర్ 22, (మనం న్యూస్): నియోజకవర్గంలోని ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు దృష్ట్యా టిడిపి నాయకత్వంపై వ్యతిరేకత రోజుకి పెరుగుతుంది. కొందరు టిడిపి పెద్దలు కాంగ్రెస్ నాయకుల నుండి పెద్ద ఎత్తున ముడుపులు తీసుకొని కింద స్థాయి కార్యకర్తలను కనీసం గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ తరుణంలో మధిర మున్సిపాలిటీ పరిధిలోని 20 వ వార్డుకు చెందిన టిడిపి పార్టీ నుండి ముక్తవరపు చిన్న వెంకటేశ్వర్లు, చారి, నాగేశ్వరరావు, కృష్ణ టిఆర్ఎస్ పార్టీలో చేరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ అభివృద్ధి పథకాలు బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ పాలన ఆకర్షితులై మధిర నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటు ఉండే నాయకుడు లింగాల కమల రాజును గెలిపించాలనే ఆకాంక్షతోనే పార్టీలో చేరుతున్నట్లు వారు తెలియజేశారు.

# జారె ఆదినారాయణ విస్తృత ప్రచారం



దమ్మపేట, నవంబర్ 22, (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని తెలుగుదేశం సిపిఐ వైయస్సార్ టిపి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణ బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహిచారు. మొండి వర్రె, శ్రీరాంపురం, సరోజినాపురం, తొట్టిపంపు, మోద్దుల గూడెం, తాటి సుబ్బన్న గూడెం, నాగుపల్లి గ్రామాల్లో నిర్వహిం చిన ర్యాలీలో జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఎటు చూసినా బైక్లు కార్లు ఆటోలతో ర్యాలీ నిర్వహించడమే కాకుండా ప్రతి చోటా పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ ర్యాలీ చూస్తే ఖచ్చితంగా విజయం సాధించే అవ కాశం ఉంది అని పలువురు చర్చించుకుంటున్నారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో జనాల్లో మరింత స్పందన కనిపిస్తుందని విశ్లేషకుల అభిప్రాయం. జారె ఆదినారాయణ గత మూడు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, ఆరోగ్యం బాగా లేని వారికి హాస్పటల్కి తీసుకువెళ్లి వారికి రోగం అయ్యేంతవరకు దగ్గరుండి సొంత మనిషిలా చూసుకోవడం, అలా గే ప్రతి ఒక్కరికి తలలో నాలుకలా మారి ప్రజలతో మమేకమై మీకు నేను న్నానంటూ హామీలు ఇస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తానని దూసుకుపో వటంతో ఆయనకు సానుకూలంగా మారింది . ఒక్కసారి నాకు ఓటు వేసి గెలిపించండి, మీకు సేవకుడిలా పని చేస్తానని జారే ఆదినారాయణ అడిగే తీరు చూస్తే ప్రతి ఒక్కరూ స్పందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో గత పది సంవత్సరాలుగా ఎన్నడూ కనపడని ఉత్సాహం కార్యకర్తల్లో కనిపి స్తోంది. ర్యాలీలో భాగంగా పలు చోట్ల ఆదినారాయణ మాట్లాడుతూ ప్ర భుత్వ కొలువును వదిలి ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే రాజకీ యాల్లోకి వచ్చానని, నాకు అందరూ సమానమని ఏ ఒక్కరి పక్షాన తాను పని చేయనని, నాకు అందరు సమానమేనని నాపై కొందరు కావాలని కొందరికే పని చేస్తానని నాపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. అలాగే ప్రజలకు సేవ చేయడమే నా తక్షణ కర్తవ్యం అని, పద వి ఉన్నా లేకపోయినా గత మూడు సంవత్సరాలుగా ప్రజాసేవ చేస్తున్నా నని, నా జీవితాంతం ప్రజాసేవకే అంకితం చేస్తానని ఆయన అన్నారు. ఈ ర్యాలీలో రావు గంగాధర్ రావు, పండు బాబు ,ఎర్ర గొర్ల రాదయ్య, కెవి సత్యనారాయణ, యువ నాయకుడు గోపి శాస్త్రి, దొడ్డ భాస్కరరావు, సాయిల నరసింహారావు, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఎమ్మెల్యే సుడిగాలి ప్రచారం



భద్రాచలం, నవంబర్ 22, (మనం న్యూస్): భద్రాచలం పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య బుధవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్లకు వెళ్లి వారిని పలకరించారు. అంతేకాకుండా పట్టణంలోని తాతగుడి సెంటర్లో హోటళ్లకు వేసి పెసరట్టు వేసి, టీ తయారు చేసి హోటల్ యజమానులను, వారి కుటుంబ సభ్యులను ఓట్లు అభ్యర్థించారు. కంప్యూటర్ కోచింగ్ సెంటర్లో కోచింగ్ నేర్చుకుంటున్న విద్యార్థులను పలకరించారు. ఇస్త్రీ కార్మికుల వద్దకు వెళ్లి బట్టలు ఇస్త్రీ చేసి ఓట్ల అభ్యర్థించారు. సెలూన్ షాపులో కూడా గడ్డం చేసి మరీ ఓట్ల అభ్యర్థించారు. రిక్షా, ఆటో తోలి కార్మికులను ఉల్లాసపరిచారు. టైలర్ లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాటాడుతూ... రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, ఇక్కడ కాంగ్రెస్ ను మళ్ళీ గెలిపించుకోవడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధిని కాంక్షిద్దామని అన్నారు. భద్రాచలం ప్రగతి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ చక్కని మేనిఫెస్టో తయారు చేసిందని, ఇందిరమ్మ రాజ్యం వచ్చాక మేనిఫెస్టో అమలు ద్వారా... పేదల సంక్షేమం సిద్ధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు మాజీ ఎమ్మెల్యే స్వామి, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేష్, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షుడు చింతిరాల రవికుమార్, భద్రాచలం గ్రంథాలయం మాజీ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైథిలి రెడ్డి, ఎన్ ఎస్యూఐ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సరెళ్ల వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పినపాక గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే


- ఐక్యమత్యంతో పనిచేసి పాయంను గెలిపించుకుందాం
- కూటమి నాయకులు..పుల్లారెడ్డి,సోదెం కుటుంబరావు, వట్టం నారాయణ దొర, పోటు రంగారావు



కరకగూడెం, నవంబర్ 22, (మనం న్యూస్): కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ పినపాక నియోజకవర్గ కార్యదర్శి పుల్లారెడ్డి,గిరిజన సంఘం రాష్ట్ర ఉపాఅధ్యక్షులు సోదెం కుటుంబరావు,టిడిపి పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వట్టం నారాయణ దొర, టిఎన్టియుసి అధ్యక్షులు పోటు రంగారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పినపాక నియోజకవర్గ గడ్డమీద ఎగిరే జెండా కాంగ్రెస్ పార్టీ జెండా నేనని తెలిపారు.కాంగ్రెస్ ఓట్ల తో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే, తల్లి పాలు త్రాగి రొమ్ము గుద్ది నట్టు కాంగ్రెస్ పార్టీని ప్రజలను మోసం చేశారని దీనిని నియోజకవర్గ ప్రజలు ఎంత మాత్రం మరచిపోరని దీనికి సమాధానం వచ్చే ఎన్నికల్లో చూపిస్తారని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల గుండెల్లో భయం పట్టుకుందని అక్రమంగా సంపాదించిన డబ్బుతో నాయకుల్ని కొనుకుంటున్నారని,బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసపూరిత హామీలతో ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నరని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ పాలనతో అప్పుల పాలయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.లిక్కర్ స్కాం, లీక్ ల స్కామ్తో రాష్ట్ర ప్రతిష్టను భ్రష్టు పట్టించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వాన్నిదే అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించారని అన్నారు. పినపాక నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్, సిపిఐ, టిడిపి, వైయస్సార్టీపీ, టీజేఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి వంగరి సతీష్, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు సిరి శెట్టి కమలాకర్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మహిళా అధ్యక్షురాలు చందా వెంకటరత్నమ్మ, మండల నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, షేక్ రఫీ, దంచనాల రాము, కాంగ్రెస్ సిపిఐ టిడిపి పార్టీల జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు అనుబంధ సంఘాలు, యువజన నాయకులు, పాల్గొన్నారు.

## ఖమ్మాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా

- ప్రజా శక్తి ముందు ఎవరైనా తలవంచాల్సిందే
- రోడ్‌షోలో మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నవంబర్ 22, (మనం బ్యూరో): హైదరాబాద్ తరువాత ఖమ్మాన్ని ఆదర్శ నగరంగా నిలుపుతానని మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలో అరాచక శక్తులు వల్ల బీహార్ నీ మించి అరాచకం సాగుతోందన్నారు. నేను నాది అనే అహంకారం తో ఖమ్మం లో అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజాశక్తి ముందు ఎవరైనాతల వంచాల్సిందేనని పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఖమ్మం పట్టణ 25వ డివిజన్ విజయలక్ష్మి హాస్పిటల్ సెంటర్, రిక్క బజార్, గాంధీ పార్క్ ప్రాంతాలలో స్థానిక నాయకులు వడ్డేపల్లి నర్సిరావు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిడిపి సిపిఐ, పార్టీల నాయకులు, కలిసి తుమ్మల విజయాన్ని ఆకాంక్షిస్తూ రోడ్ షో నిర్వహించారు. అనంతరం జరిగిన స్ట్రీట్ కార్నర్ సభలో పాల్గొన్న తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి అహంకార పాలన తో జనం విసుగెత్తిపోయారని అన్నారు. ఖమ్మంలో అరాచక పాలన తరమి కొట్టాలని అమెరికా లో ఉన్న వాళ్ళు ఓటేయడానికి వస్తున్నారన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన పనులే నిలుస్తాయని అన్నారు. గోదావరి జలాలతో పాలేరు రిజర్వాయర్ నింపితే శాశ్వత తాగు నీటి సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ చారిత్రక ఎన్నికల్లో నా గెలుపు ఖమ్మం ప్రజానీకం గెలుపు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంజిరాల రాజేష్, పాదిల రవికుమార్, కామ అశోక్, కూల్ హోమ్ ప్రసాద్, బాణాల లక్ష్మణ్, శ్రీనుతో పాటు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ నాటికి దళిత బంధు పథకం అమలు

- దళితుల ఆర్థికాభివృద్దే కేసీఆర్ ఏకైక లక్ష్యం
- కారు గుర్తుకు ఓటెయ్యండి - సండ్రని గెలిపించండి
- సండ్ర విజయాన్ని కాంక్షిస్తూ తనయులు సండ్ర భార్గవ్, తేజ ఇంటింటి ప్రచారం



కల్లూరు టౌన్, నవంబర్ 22(మనం న్యూస్): కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామంలోని (దళిత వాడల్లో) ఎస్సీ కాలనీల్లో సత్తుపల్లి బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రజా నేత సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ వారి తనయులు సండ్ర భార్గవ్, తేజ ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి జరిగిన అభివృద్ధి పనులు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. సండ్ర ని జరగబోవు ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రజా వాణిని అసెంబ్లీ లో వినిపించేందుకు మరో అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా భార్గవ్ తేజలు మాట్లాడుతూ... సత్తుపల్లి నియోజకవర్గం జరుగుతున్న అభివృద్ధి పనులు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ మే తన కుటుంబంగా, ప్రజలే వారి కుటుంబ సభ్యులుగా భావించి, నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న సండ్ర వెంకట వీరయ్యని గెలిపించి కేసీఆర్ నాయకత్వానికి కానుకగా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలప్పుడు మాత్రమే మీ ముందుకు వచ్చి పోయే, కాంగ్రెస్ సహా ఇతర పార్టీల మోసపు మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో దళితులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం దళిత బంధు పథకాన్ని ఎన్నికల అనంతరం నూటికి నూరు శాతం అమలు చేసి తీరడం ఖాయం అని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి వచ్చే క్రిస్టమస్ నాటికే దళిత బంధు పథకం అమలు ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలియజేశారు. మీ అమూల్యమైన ఓటు ముద్రను కారు గుర్తుపై వేసి సండ్ర ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగించే మరో అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లమందల ప్రసాద్ , ఏఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ మండల సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని శ్రీనివాసరావు, వల్లభనేని రవి, దొడ్డపనేని రవి, బొక్కా వెంకటేశ్వర్లు, ఫైజియో తెరఫి డా.,, మాగంటి ప్రభాకర్, యూత్ నాయకులు పైళ్ళ రామారావు, పరిగడుపు వెంకటేశ్వర్లు, జానపాటి రామారావు, జీనుగు సురేష్, పాగ బాబురావు, వేము వినోద్, మేకల రాజేష్, పాగ ఆదాం, పెరిగడుపు సూరయ్య, అంజారావు, ఇనపనూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ రాహుల్ జిడ్డు బ్యాటింగే టీమిండియా కొంపముంచింది

వన్డే ప్రపంచకప్ ముగిసి మూడు రోజులు గడుస్తున్నా.. టీమిండియా ఫైనల్ ఓటమిపై విశ్లేషణలు ఆగడం లేదు. టీమిండియాదే అని భావించిన ప్రపంచకప్పు ఆస్ట్రేలియా ఎగరేసుకు పోవడంతో భారత అభిమానులంతా దు:ఖంలో మునిగిపోయారు. వరుసగా పది విజయాలతో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన టీమిండియా.. తుదిపోరులో ఓడటంపై మాజీ ఆటగాళ్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ చానెల్తో మాట్లాడిన టీమిండియా మాజీ ఓపెనర్, బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆస్ట్రేలియాతో ఫైనల్లో టీమిండియా ఓటమికి కేఎల్ రాహుల్ జిడ్డు బ్యాటింగే కారణమని గంభీర్ అభిప్రాయపడ్డాడు. కనీసం బౌండరీలు కొట్టేందుకు కూడా ప్రయత్నించక పోవడం దారుణమని విమర్శించాడు. రిస్క్ తీసుకొని షాట్లు ఆడితేనే టీమిండియాకు భారీ స్కోర్ లభించేదని తెలిపాడు. 'ప్రపంచకప్ ఫైనల్లో గెలవాలంటే ధైర్యంగా ఆడాలి. భాగస్వామ్యాలు నెలకొల్పాలన్న భారత ఆటగాళ్ల ప్రయత్నాన్ని అర్థం చేసుకోగలను. కానీ 11 నుంచి 40 ఓవర్ల వరకూ బౌండరీలు కొట్టకుండా ఆడటం సరి కాదు. ఎవరో ఒకరు రిస్క్ చేయాల్సింది. తొలి ఆరు ఏడుగురు బ్యాటర్లు రిస్క్ చేసి దూకుడుగా ఆడి ఉంటే బాగుండేది. అప్పుడు150 పరుగులకు ఆలౌటైనా నాకు నచ్చేది. కానీ ప్రపంచకప్ ఫైనల్ వంటి బిగ్ మ్యాచ్లో భారత్ నిర్దేశించిన 240 పరుగుల లక్ష్యం ఏ మాత్రం సరిపోదు. రిస్క్ చేసి షాట్లు ఆడి ఉంటే కొడితే 300 ప్లస్ రన్స్ చేసేవాళ్లు. లేదంటే 150 పరుగులకు ఆలౌట్ అయ్యేవాళ్లు. భారత జట్టులో లోపించింది ఇదే. అందుకే ఐసీసీ టోర్నమెంట్లను గెలవలేక పోతున్నాం. తాను ఔటైనా.. మిగతా వాళ్లు దూకుడుగా ఆడాలని మ్యాచ్కు ముందు రోహిత్ జట్టు ఆటగాళ్లకు చెప్పి ఉండాల్సింది. ముఖ్యంగా కేఎల్ రాహుల్ జిడ్డు బ్యాటింగ్ టీమిండియాకు తీవ్రని నష్టం చేసింది. కోహ్లీ నిదానంగా ఆడుతున్నప్పుడు రాహుల్ దూకుడుగా ఆడాల్సింది. కానీ రాహుల్ కూడా జిడ్డు బ్యాటింగ్తో విసిగించడంతో ప్రత్యర్థి బౌలర్లకు మరింత బలం చెకూరింది. అదే జోరులో చెలరేగిన బౌలర్లు భారత్ పతనాన్ని శాసించారు. ధాటిగా ఆడుంటే బౌలర్లు ఒత్తిడికి గురై తప్పిదాలు చేసేవారు. ధైర్యం చేసి భారీ షాట్లు ఆడిఉంటే 310 స్కోర్ చేసుండేవాళ్లం. ప్రపంచ కప్ ఛాంపియన్లుగా నిలిచేవాళ్లం. 240 పరుగుల లక్ష్యం సరిపోతుందిలే అని అనుకోవడానికి ఇదేమీ 1990 కాదు కదా'గౌతమ్ గంభీర్ ప్రశ్నించాడు. ఫైనల్కు ముందు భారీ స్కోర్లు నమోదు చేసిన భారత్ కీలక పోరులో మాత్రం 240 పరుగులకే ఆలౌటైంది. మొదటి పది ఓవర్లలో 80 పరుగులు చేసిన భారత్. మిగతా 40 ఓవర్లలో కేవలం 160 పరుగులు చేయగలిగింది. అందులో కేవలం నాలుగు ఫోర్లు మాత్రమే ఉన్నాయి.




## టీమిండియా హెడ్ కోచ్ రేసులో వీరేంద్ర సెహ్వాగ్

- ఆ ఇద్దరితో పోటీ!

వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్తో టీమిండియా హెడ్ కోచ్గా రాహుల్ ద్రవిడ్ రెండేళ్ల పదవికాలం పూర్తయింది. దాంతో భారత జట్టు నయా కోచ్ ఎవరనే అంశం చర్చనీయాంశమైంది. రవి శాస్త్రి తరహాలో రాహుల్ ద్రవిడ్ పదవి కాలాన్ని పొడిగిస్తారా? లేక కొత్త కోచ్ను నియమిస్తారా? అనేది చూడాలి. ద్రవిడ్ మాత్రం టీమిండియా హెడ్ కోచ్గా కొనసాగడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ప్రపంచకప్ ఫైనల్ అనంతరం మీడియా సమావేశంలో తెలిపాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్కు నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్సీఏ) డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ తాత్కాలిక కోచ్గా వ్యవహరించనున్నాడు. ద్రవిడ్ తప్పుకున్నా.. తప్పించినా.. టీమిండియా హెడ్ కోచ్ రేసులో లక్ష్మణ్ ముందు వరుసలో ఉండనున్నాడు. అతనితో పాటు టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్, స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే కూడా టీమిండియా హెడ్ కోచ్ పదవి స్వీకరించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది.

### 1.వీవీఎస్ లక్ష్మణ్..

టీమిండియా హెడ్ కోచ్ పదవి చేపెట్టేందుకు లక్ష్మణ్ ముందు వరుసలో ఉన్నాడు. ప్రస్తుతం ఎన్సీఏ డైరెక్టర్గా కొనసాగుతుండటం అతనికి అడ్వాంటేజ్. రాహుల్ ద్రవిడ్ సైతం ఎన్సీఏ డైరెక్టర్గా సేవలు అందించే టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతలు స్వీకరించాడు. ఎన్సీఏ డైరెక్టర్గా పని చేయడం వల్ల యువ ఆటగాళ్లతో పాటు జట్టులో ఉన్న ఆటగాళ్ల ఫిట్నెస్, ఫ్లా కూడా అవగాహన ఉంటుంది. ఇక వీవీఎస్ లక్ష్మణ్కు కోచ్గా చాలా అనుభవం ఉంది. 2013లో అతను కోచింగ్ కెరీర్ ప్రారంభించాడు. సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు మెంటార్గా తన కోచింగ్ మొదలు పెట్టాడు. 2021 వరకు మెంటార్గా సన్రైజర్స్కు సేవలు అందించిన



లక్ష్మణ్ 2021లో బీసీసీఐ సూచనలతో ఎన్సీఏ డైరెక్టర్ పదవిని స్వీకరించాడు.

### 2. వీరేంద్ర సెహ్వాగ్..

ఇటీవలే ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్ జాబితాలో చోటు దక్కించుకున్న వీరేంద్ర సెహ్వాగ్ కూడా టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతలను స్వీకరించేందుకు ఆసక్తి చూపుతున్నాడు. ప్రస్తుతం అతను ఏ ఐపీఎల్ ఫ్రాంచైజీతో ఒప్పందం చేసుకోలేదు. హెడ్కోచ్గా నియమిస్తే సౌతాఫ్రికా సిరీస్తోనే బాధ్యతలు స్వీకరిస్తాడు. రిటైర్మెంట్ ప్రకటించిన రెండేళ్ల నుంచే హెడ్ కోచ్గా పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నాడు.

### 3. అనిల్ కుంబ్లే..

అనిల్ కుంబ్లేకు టీమిండియా హెడ్ కోచ్గా పనిచేసిన అనుభవం ఉంది. అతని పర్యవేక్షణలోనే టీమిండియా 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఓడింది. కానీ ఆటగాళ్ల పట్ల కఠినంగా ఉంటున్నాడని, అతని పర్యవేక్షణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనే ఫిర్యాదులు రావడంతో కుంబ్లేను తప్పించారు.

## లక్నోకు దిమ్మతిరిగే షాకిచ్చిన గంభీర్..

- ఆ ఫ్రాంచైజీ వదిలేసి మళ్లీ పాత టీంలోకి!

ఐపీఎల్లో ట్రోఫీ నెగ్గిన అతి కొద్ది మంది కెప్టెన్లలో టీమిండియా మాజీ ఓపెనర్ గౌతం గంభీర్ ఒకడు. గతేడాది ఐపీఎల్లో లక్నో సూపర్ జెయింట్స్కు గ్లోబల్ మెంటా ర్గా గంభీర్ వ్యవహరించాడు. అయితే వచ్చే ఐపీఎల్ ముందు అతను కీలక నిర్ణయం తీసుకున్నాడు. వచ్చే సీజన్ నుంచి తను మళ్లీ కేకేఆర్తో కలవనున్నట్లు ప్రకటించాడు. ఈ విషయాన్ని కోల్కతా నైట్ రైడర్స్ యాజమాన్యం కూడా ప్రకటించింది. లక్నో సూపర్ జెయింట్స్ నుంచి తను బయటకు వచ్చేసినట్లు గంభీర్ ప్రకటించిన నిమిషాల వ్యవధిలోనే కేకేఆర్ ఈ ట్వీట్ చేసింది. గంభీర్ మళ్లీ కేకేఆర్ ఫ్రాంచైజీతో కలుస్తున్నట్లు ఈ ప్రకటనలో పేర్కొంది. అలాగే ఫ్రాంచైజీ యజమాని షారుఖ్ ఖాన్ కూడా ఈ వార్త పై సంతోషం వ్యక్తం చేసినట్లు పేర్కొంది. తాజాగా గౌతం గంభీర్ కూడా ఈ వార్తపై స్పందించాడు. కేకేఆర్ మెంటా ర్గా రీఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించాడు. 'నేను తిరిగొచ్చాయి. ఆకలిగా ఉన్నాను. నేను 23. ఆమీ కేకేఆర్' అని ట్వీట్ చేశాడీ లెజెండ్. గత రెండు సీజన్లలో లక్నో సూపర్ జెయిం ట్స్ మెంటార్గా గంభీర్ వ్యవహరించాడు. 2022 మెగా వేలంలో ఆ జట్టు కూర్పును నిర్ణయించడంలో కూడా అత ను కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇక కేకేఆర్తో గంభీర్ అనుబంధం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. అతను 2011 నుంచి 2017 వరకు కేకేఆర్ తరపున ఐపీఎల్ ఆడాడు. వీటిలో కూడా 2012, 2014 రెండు సీజన్లలో గంభీర్ సారథ్యంలోని ఈ టీం ట్రోఫీ కూడా అందుకుంది. తద్వారా ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తర్వా త అత్యధిక సార్లు ట్రోఫీ నెగ్గిన ఫ్రాంచైజీగా కేకేఆర్ నిలి చింది. మళ్లీ కేకేఆర్ను అప్పటి స్థాయికి తీసుకెళ్లడం కోసం హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిట్తో కలిసి గంభీర్ పని చేయనున్నాడు.

## శుభ్మన్ గిల్తో ప్రేమాయణం..

- నెటిజన్లకు సారా టెండూల్కర్ స్పెషల్ రిక్వెస్ట్!



సోషల్ మీడియా వేదికగా తన పేరిట జరుగుతున్న అసత్య ప్రచారాన్ని క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ తనయ సారా టెండూల్కర్ ఖండించింది. తన పేరిట ఉన్న నకిలీ ఖాతాల్లో డీప్ ఫేక్ ఫొటోలను షేర్ చేయడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. సదరు ఖతాలపై చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సారా టెండూల్కర్ ఇన్స్టా గ్రామ్ వేదికగా సుదీర్ఘ పోస్టు షేర్ చేసింది. టీమిండియా స్టార్ ఓపెనర్ శుభ్మన్ గిల్తో సారా టెండూల్కర్ పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు గత రెండేళ్లుగా ప్రచారం జరుగుతుంది. టీమిండియా మ్యాచ్లకు హాజరైనప్పుడల్లా శుభ్మన్ గిల్ బ్యాటింగ్ చేసే సమ యంలో టీవీ కెమెరాలు పదే పదే సారా టెండూల్కర్ను చూపించ డంతో పాటు ఈ ఇద్దరూ ప్రైవేట్ కార్యక్రమాల్లో కలుసుకోవడం ఈ ప్రచారానికి బలాన్ని చేకూర్చింది. వన్డే ప్రపంచకప్ 2023 సందర్భంగా టీమిండియా ఆడిన కీలక మ్యాచ్లకు సారా టెండూ ల్కర్ హాజరవ్వడంతో ఈ ఇద్దరి లవ్ గాసిప్స్ హల్చల్ చేశాయి. శుభ్మన్ గిల్తో సారా టెండూల్కర్ ఉన్న డీప్ ఫేక్ ఫొటోలు కూడా వైరల్ అయ్యాయి. సారా టెండూల్కర్ పేరిట ఎక్స్ వేదికగా బ్లూటిక్ మార్క్తో ఉన్న ఓ అకౌంట్లోనే శుభ్మన్ గిల్ ఫొటోలను షేర్ చేయడం.. అతన్ని లవ్ చేస్తున్నట్లు ప్రకటించడం వంటి పోస్టు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. దాంతో ఈ ఫేక్ ప్రచారంపై స్పందించిన సారా టెండూల్కర్.. ఎక్స్ వేదికగా తనకు అకౌంటే లేదని, అవన్నీ నకిలీ ఖాతాలు అని స్పష్టం చేసింది. సదరు ఖాతాలపై చర్యలు తీసుకోవాలని ఎక్స్ ప్లాట్ఫామ్ను కోరింది. వీలైనంత త్వరగా తన పేరిట ఉన్న నకిలీ ఖాతాలను గుర్తించి తొలిగించాలని డిమాండ్ చేసింది. 'మన సంతోషాలు, బాధలతో పాటు దిన చర్యలను పంచుకునేందుకు సోషల్ మీడియా అద్భుతమైన వేదిక. అలాంటి ఈ వేదికను అవాస్తవాలతో నింపేస్తూ టెక్నాలజీని దుర్వినియోగం చేయడం విస్తుగొలుపు తోంది. నాకు సంబంధించిన డీప్ ఫేక్ ఫొటోలను నేను చూశాను. ఎక్స్(ట్విటర్) వేదికగా నా పేరిట ఉన్న కొన్ని ఖాతాలు జనాలను తప్పుదారి పట్టిస్తున్నాయి. వాస్తవానికి ఎక్స్ వేదికగా నాకు అకౌంట్ లేదు. నా పేరిట ఉన్న నకిలీ ఖాతాలను ఎక్స్ గుర్తించి తొలగిస్తుందని ఆశిస్తున్నాను. వినోదం కోసం నిజాన్ని పణంగా పెట్ట కూడదు. వాస్తవాలను పంచుకోవడానికే సోషల్ మీడియాను ఉపయోగిద్దాం. ఆ తరహా కమ్యూనికేషన్ను మాత్రమే ప్రోత్సహిద్దాం.'అని సారా టెండూల్కర్ విజ్ఞప్తి చేసింది. ఈ పోస్ట్లో ఎక్కడా కూడా శుభ్మన్ గిల్ పేరును ప్రస్తావించలేదు. అతనితో లవ్ ఎఫైర్ ఉన్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఖండించలేదు. నకిలీ ఖాతాలను మాత్రమే తొలగించాలని రిక్వెస్ట్ చేసింది.

## రూ.30 కోట్ల ఇల్లు కబ్జా.. నటి స్వాతి దీక్షిత్పై కేసు

మనం సినిమా manamcinema

నటి, బిగ్ బాస్ ఫేమ్ స్వాతి దీక్షిత్పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయ్యింది. జూబ్లీహిల్స్లో రూ.30 కోట్ల ఇంటి కబ్జా కోసం ప్రయత్నిస్తున్న నిందితుల్లో స్వాతి కూడా ఉన్నట్లు పోలీసులు తేల్చారు. అసలు విషయం ఏంటంటే.. అమెరికాకు చెందిన ఒక మహిళకు చెందిన ఇల్లు.. లీజు కేసు కోర్టులో నడుస్తోంది. ఆ కేసు విషయంగా స్వాతికి, ఆమెకు ఏడాదిగా వివాదం జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే ఇంట్లో ఎవరులేని సమయంలో కొంతమంది దుండగులతో పాటు స్వాతి దీక్షిత్, చింతల ప్రశాంత్ అనే వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి, వాచ్మెన్పై దుర్భాషలాడి.. వెంటనే ఇల్లు ఖాళీ చేయమని, లేకపోతే చంపేస్తామని బెదిరించినట్లు సమాచారం. వెంటనే.. వాచ్ మెన్.. పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు ఇవ్వడంతో ఈ విషయం బయట పడింది. ఈ ఘటనపై ఐపీసీ 147, 148, 447, 427, 504, 506 ట్ఫ్రీ రీజ్జీజి.147 కిం కేసు నమోదు చేశారు. ఇక స్వాతితో పాటు మరో 20 మందిపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇక స్వాతి దీక్షిత్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏం పిల్లో ఏం పిల్లడో చిత్రంలో హీరోయిన్ స్నేహితురాలిగా నటించి మెప్పించింది. ఆ తరువాత 2012లో బెంగాలీలో తోర్ నామ్ సినిమాలో తొలిసారి హీరోయిన్ గా నటించింది. ఇక తెలుగులో దెయ్యం, జంప్ జిలాని, గమ్మత్తు లాంటి సినిమాలో కనిపించింది. బిగ్ బాస్ సీజన్ 4 లో కంటెస్టెంట్ గా పాల్గొంది. హౌస్ నుంచి బయటికి వచ్చాకా .. ఈ భామ ఎక్కడా కనిపించింది లేదు.



## ఎన్టీఆర్ కేరీర్లో అరుదైన రికార్డ్ సినిమాలు



ఎన్టీఆర్.. ఈ పేరుకు తెలుగు చిత్ర పరిశ్రమలో పెద్దగా పరిచయం అక్కర్లేదు .. త్రిపుల్ ఆర్ సినిమాతో వరల్ స్టార్ అయ్యాడు.. నందమూరి వారసుడుగా తారక్ అభిమానుల గుండెల్లో నిలిచాడు. నందమూరి వారసుడుగా సినిమాలలోకి ఎంట్రీ ఇచ్చిన కూడా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను ఏర్పరచుకున్నాడు.. అందుకే చాలా మందికి నందమూరి అభిమానులకు ఎన్టీఆర్ అంటే ఎనలేని అభిమానం.. అలా చాలా మంది సినిమాలతో పాటుగా రాజకీయ జీవితాన్ని కూడా చూడాలని కోరుతున్నారు .. కానీ ఎన్టీఆర్ మాత్రం అందుకు మౌనంగానే ఉన్నారు.. ఆయన కేరీర్ లో బ్లాక్ బాస్టర్ హిట్ అయిన సినిమాలు ఏంటో ఓ లుక్ వేద్దాం పదండీ.. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన స్టూడెంట్ నెంబర్ 1 సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈ హీరో మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.. అంతేకాదండోయ్.. బ్లాక్ బాస్టర్ హిట్ను తన ఖాతాలో వేసుకున్నాడు.. అలా చెప్పుకుంటూ పోతే ఎన్నో బ్లాక్ బాస్టర్ సినిమాలు ఎన్టీఆర్ లైఫ్లో కనిపిస్తాయి.. అయితే ఎన్ని సినిమాలు చేసినా అందులో కొన్ని సినిమాలు మాత్రం ఆ హీరోలకు పేరు తీసుకురావడంతో పాటుగా వారి పేరును చరిత్రలో నిలిచేలా చేస్తాయి. అందుకే ఎన్టీఆర్ సినిమాలకు ప్రత్యేకత ఎక్కువే.. అలా ఎన్టీఆర్ సినిమాలలో ముఖ్యమైన సినిమాలు కూడా కొన్ని ఉన్నాయని ఆయన అభిమానులు అంటున్నారు.. అ వెంటే స్టూడెంట్ నెంబర్ వన్, సింహాద్రి, ఆది, అశోక్, యమదొంగ, జై లవకుశ, జనతా గ్యారేజ్, త్రిపుల్ ఆర్ ఈ సినిమాలు ఎన్టీఆర్ సినీ చరిత్రలో చెప్పుకోదగిన సినిమాలు.. ఎన్టీఆర్ నటించిన త్రిపుల్ ఆర్ సినిమాకు ఆస్కార్ గెలుచుకోవడంతో గ్లోబల్ స్టార్ అయ్యాడు.. హాలీవుడ్, బాలీవుడ్లో కూడా సినిమా అవకాశాలు రావడం విశేషం.. స్వతహాగా కూడా ఎన్టీఆర్ అంటే అందరికీ ఇష్టమే.. తన మంచి మనసు పదిమందికి సాయం చేయాలనే ఆలోచనలతో, చేసే పనులతో చాలామంది అభిమానుల మనసును చూరగొన్నాడు.. అందుకే ఆయన అంటే సినీ ప్రేక్షకులతో పాటుగా నందమూరి అభిమానులకు కు కూడా చాలా ఇష్టం.. ప్రస్తుతం ఎన్టీఆర్ దేవర సినిమా చేస్తున్నారు.. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకులకు ముందుకు రాబోతుంది.



## సోషల్ మీడియాలో నయనతార యాక్టివ్

నిన్నటిదాకా దూరం దూరం అంటున్న నయనతార, ఇప్పుడు ఆ దూరాన్నే దూరం పెట్టేశారు. సోషల్ మీడియాలో సూపర్ యాక్టివ్ అయ్యారు. జస్ట్ తన విషయంలోనే కాదు, పిల్లల విషయంలోనూ జోరు పెంచుతున్నారు నయన్. ఆమెలో వచ్చిన మార్పు చూసి వారెవా అంటున్నారు జనాలు. ఫెలో హీరోయిన్లు దాస్తున్న ఓ విషయంలో నయన్ మాత్రం యమా ఫ్లెక్సిబుల్గా ఉంటున్నారు. ఇంతకీ ఏ విషయం అంటారా? కిడ్స్ టాపిక్ అండీ! గతంలో తన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడానికి ఒకటికి పది సార్లు ఆలోచించిన నయన్, ఇప్పుడు ఆల్ ఐడీస్ని వెరిఫై చేయించుకుని ట్రెండ్లో ఉంటున్నారు. రీసెంట్గా ఆమె బర్త్ డేకి హోరెత్తింది సోషల్ మీడియా. పిల్లలిద్దరితో నయన్ తరచుగా పోస్ట్ చేస్తున్న పిక్స్ గురించి కూడా డిస్కషన్ జరుగుతోంది. నయనతార పిల్లల పిక్స్ తో ఇప్పుడు పబ్లిక్కి దగ్గర కావడానికి ట్రై చేస్తుంటే, నియర్ ఫ్యూచర్లోనూ పాప ఫేస్ని రివీల్ చేసేలా లేరు ఆలియా. పిల్లల ఫొటోలను షేర్ చేసే టాపిక్ మీద రీసెంట్గా కాస్త సీరియస్గానే రియాక్ట్ అయ్యారు ఆలియా. తన కూతురిని ఇన్స్టా పీస్ చేయడం ఇష్టం లేదని స్ట్రాంగ్గా చెప్పేశారు. నార్త్లో ఆలియా, సౌత్లో నయనతార ఇద్దరూ ఒకే స్ట్రేచర్లో ఉన్న నాయికలు. అలాంటిది పిల్లల విషయంలో ఒకరు అలా, ఇంకొకరు ఇలా స్పందిస్తుండటంతో, ఎవరి అభిప్రాయాలు వాళ్లవంటున్నారు క్రిటిక్స్.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.